స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 23 - :: హైదరాబాద్ బుధవారం 24 - 1 - 1962 - :: 4 పేజీలు 7 నయాపైసలు

మొత్తం 17 నామినేషన్ పత్రాల నిరాకరణ

హైదరాబాద్, జనవరి 23

ఇక్కడి చీఫ్ ఎలక్షను కమిషనర్ కార్యాలయానికి నేడు అందిన సమాచారాన్నిబట్టి రాష్ట్రములోని 43 లోకసభ స్థానాలకు 204 నామినేషన్‌లు దాఖలు కాగా నాలుగు మినహా మిగిలినవన్నీ ఆమోదింపబడ్డాయి. నికింద్రాబాదునుండి ఒకటి, శ్రీకాకుళంనుండి 8 నామినేషన్ల విషయమై రిటర్నింగ్ అధికారులు ఇంకా నిర్ణయము ప్రకటించలేదు. 300 అసెంబ్లీ స్థానాలకు మొత్తము 1825 నామినేషన్‌లు దాఖలయ్యాయనీ అందులో 18 నామినేషన్‌లు మాత్రము నిరాకరించబడ్డాయనీ కూడా తెలుస్తున్నది.

గోవా చర్యకాలంలో పోర్చుగల్‌ను పాకిస్తాన్ కూడా అటకాయించిందట

కరాచీ, జనవరి 23: గోవామీద భారత ప్రభుత్వము విజయచర్య తీసుకుంటున్న సమయములో ఆయుధాలు, మందుగుండు సామగ్రితో గోవాకు ప్రయాణమై వస్తున్న రెండు పోర్చుగీసు నౌకల్ని అటకాయించి వాటి నావికుల్ని పాకిస్తాన్ ప్రభుత్వం నిర్బంధించిందట. పాకిస్తాన్ వలస రాజ్యాధిపత్య దేశాలకు అనుకూలముగా ఎన్నడూ లేదంటూ నేడు పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరి విషయము వెల్లడించాడు. గోవాకు సైనికుల్ని చేరవేసే పోర్చుగీసు విమానాల్ని ఆరోజుల్లో కరాచీలో ఆగనివ్వలేదట కూడా. పోర్చుగీసు ప్రభుత్వము అడుగుతున్నప్పటికీ ఆ నౌకల్ని, ఆ నావికుల్ని పాకిస్తాన్ ఇంకా విడువలేదట.

మరో పార్టీ ఏదైనా, కాంగ్రెసుకన్న ఎక్కువ పొరబాట్లే చేస్తుంది

పంజాబీ సూబా యేర్పాటు జరుగదు

లూధియానా బహిరంగ సభలో ప్రధాని ప్రకటన

లూధియానా, జన 23

పంజాబీ సూబా నేర్పాటు చేసిన పంజాబువినాశానికి నాంది యౌతుంది గనుక పంజాబీ సూబా నేర్పాటు చేయాలను అకాలీల కోర్కెను మన్నించేది లేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడిచట ప్రకటించారు.

దాదాపు రెండు లక్షలమంది పాల్గొన్న ఒక బహిరంగసభలో శ్రీ నెహ్రూ ఉపన్యసిస్తూ మాచేతిలో అధికారమున్నంతవరకు సూబా సు యేర్పాటు చేయుట అసంభవమని అన్నారు.

సమావేశానంతరం ప్రధాని సభా స్థలిని వీడిపోకుండా ఆయననుదర్శించుకుతూహలంతో చొచ్చుకవచ్చిన ప్రజా వెల్లువను ఆపుటకు పోలీసు, హాలంటీర్లు యెంతో ప్రయాసపడినా లాభం లేకపోయింది. చివరకు యేదో ఒకరీతి గొడ్డి దారిని కల్పించి శ్రీ నెహ్రూను అచటి నుండి అంపారు. జీపులో వెళ్ళుచున్న నెహ్రూగారు తైకొడుతుప్రజలు కొంతవరకు జీపు వెనుక పరుగెత్తారు.

ఇంతకుముందు యెప్పుడూ లేనట్టి విప్లవం, 40 కోట్ల ప్రజలను అభివృద్ధిలోకి తెచ్చు విప్లవం జరుగుచున్న ఈ తరంలోనున్న ప్రజలు అదృష్టవంతులని ప్రధానిఅన్నారు. అకాలీదళము, హిందీ రక్షణ సమితి మొదలైన మత పాతిక పార్టీలు మత విప్లవాలను లేవదీయుట మిక్కిలి తెలివిహీనమైన పని అని ఆయన చెప్పారు.

ఒక్క విభజనవల్ల మనమెన్నో కష్టాలనెదుర్కోవాల్సివచ్చింది. మరో విభజనను మాత్రం సహించేది లేదని నెహ్రూ ప్రకటించారు

సిక్కుల కష్టనిష్టురాల విచారణకు కమిషన్‌ను నియమిస్తానని హామీఇచ్చి తర్వాత కాదన్నానని అకాలీలు వ్యర్థ ప్రసంగాలు చేయుచున్నారు. నేను హామీలు ఇచ్చింది లేదు వాటిని కాదననూ లేదు అని శ్రీ నెహ్రూ విస్పష్టం చేశారు. "నేను యే హామీలిచ్చి తరువాత కాదన్నానో తెలుపుమని యే అకాలీ నాయకున్ని అడిగినా సమాధానం శూన్య"మని ప్రధానిచెప్పారు.

ప్రస్తుతం యేర్పాటు చేయబడిన కమిషన్‌లో ప్రముఖులున్నారు. కమిషన్‌ను కోరి దానిముందుకు అకాలీలు వచ్చుట లేదు. అది యేమి చేయాలో చేసి తీరుతుంది. అకాలీలు మాట్లాడేవన్నీ నిరాధారాలని వారి చర్యలు తెలుపుచున్నవని ప్రధాని చెప్పారు.

దేశంలో కాంగ్రెస్‌తప్ప సుస్థిర ప్రభుత్వాన్ని యేర్పాటు చేయు పార్టీ యేదీ లేనందున ప్రజలు కాంగ్రెస్‌కే ఓటు చేయాలని ప్రధాని కోరారు

.....

అల్జీరియా-సౌదీఅరేబియా సంబంధాలు

పూర్తిగా బెడిసిపోయే పరిస్థితి

కైరో, జనవరి 23

ఐక్యఅరబ్ రిపబ్లిక్ మరియు సౌదీ అరేబియా మధ్యగల స్వల్ప వివాదాలు తీవ్రరూపాన్ని దాల్చి ఈ ఉభయదేశాల మధ్య సంబంధాలు పూర్తిగా బెడిసేలా కాన్పిస్తున్నది

సౌదీఅరేబియా నుండి 43 మంది మాస్టర్ ప్రింటర్ల ఈజిప్టుకువెళ్ళనివ్వకుండా అటకాయించడం ఈజిప్టునుండి ప్రతిపదా వెళ్ళే మళ్ళాయాత్రికులపై పన్నువసూలు చేస్తుండటం, యీ రెండుదేశాలమధ్య దౌత్యసంబంధాలు తెగదెంపు అయ్యే పరిస్థితిని సృష్టిస్తున్నాయని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈజిప్టునుండి వచ్చే హజ్ యాత్రికులనుండి వసూలుచేసే పన్ను ఈజిప్టు నా దె ము లలో కాక విదేశీ మారకద్రవ్యంగా చెల్లించాలని సౌదీఅరేబియా పట్టు బడుతున్నదట.

బాంగ్‌కాక్‌లో అగ్నిప్రమాదం

వెయ్యిఇండ్లు ధ్వంసం

బాంగ్ కాంక్, జనవరి 23

బాంగ్ కాక్‌లోని ఒకమురికివాడలో ఈనెల 21 వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి దాదాపు వెయ్యిఇండ్లు ధ్వంసమైనవి. ఈఅగ్నిప్రమాదమువల్ల వేలాది ప్రజ నిరాశ్రయులైనారు. మంటలను అదుపులోనికి తీసుకోవచ్చే వరకు నాలుగుగంటలు పట్టింది. ఒక గుడ్డి మునలివాడు ఈమంటలలో పడి మరణించాడట దాదాపు 170 వేల పైరింగ్‌ల నష్టం వాటిల్లినదని అంచనా వేయబడింది.

.....

న్యూగినీ వివాద పరిష్కారానికి సమితి విచారణాసంఘం

డచ్ న్యూగినీ జాతీయ సంఘం సూచన

హాలండ్, జన 23

నెదర్లాండు, ఇండోనేషియా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించేందుకై సమితి విచారణాసంఘం డచ్ న్యూ గినీని సందర్శించాలని సూచిస్తూ డచ్ న్యూగినీ జాతీయ సంఘం గత రాత్రి ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

పపువన్ వాలంటరీ దళాన్ని బలపరచాలనిమరో తీర్మానం చేయబడింది.

జనరల్ ఎన్నికలలో స్త్రీల ముఖాముఖిపోటీ

రాష్ట్రంలో జరిగే సూచన

హైదరాబాద్, జనవరి 23

నిజామాబాదు జిల్లాలోని ఎల్లారెడ్డి (రిజర్వు) నియోజక వర్గం నుండి, రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి సదాలక్ష్మి (కాం) తో, ఆంధ్రప్రదేశ్ రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శిని శ్రీమతి కె. ఈశ్వరీ బాయి పోటీచేస్తున్నది.

ఫిబ్రవరి 21వతేదీన ఈ నియోజక వర్గంలో పోలింగ్ జరుగుతుంది.

...—

ఫిజోచే బ్రిటిష్‌పొర స్వత్వనిరాకృతి

భారతహైకమీషనుకు తెలియదని వార్త

లండన్, జనవరి 23

తిరుగుబాటు నాయకుడు ఎ. జెడ్. ఫిజో బ్రిటిష్ పొరస్వత్వమునకు నిరాకరించాడను విషయం యిచట భారత హైకమిషన్‌కు తెలియదు ఇంతకు ముందు ఫిజో బ్రిటన్ పొరస్వత్వాన్ని కోరగా యీయబడియుండెను.

తాను భారతదేశ పౌరుడైనందున బ్రిటన్ పొరత్వాన్ని స్వీకరించలేనని ఫిజో నిన్న ఒక విలేఖరుల సమావేశంలో చెప్పాడు.

తన చర్యలపట్ల బాహ్యప్రపంచపు ఆర్థికంగా, నైతికంగా సహకరించాలని ఫిజో ప్రయత్నించుచున్నాడు.

.....

లోహియాను బలపరచడానికి జనసంఘ నిర్ణయం

లక్నో, జనవరి 23

ఫూల్‌పూర్ నియోజకవర్గములో ప్రధాని శ్రీ నెహ్రూతో పోటీచేస్తున్న సోషలిస్టు నాయకుడు డా॥ లోహియాను బలపరచడానికి జన సంఘము నిర్ణయించింది.

సాలాజార్ విధానాల మార్పునకు ఆంక్షలు విధించాల్సిందే

ఐక్యరాజ్య సమితితో రష్యాప్రతినిధి అభ్యర్థన

న్యూయార్క్, జన 23

అంగోలా స్వాతంత్ర్య సాధనకు పోర్చుగల్‌పై ఆయుధాల నిషేధం, ఇతర ఆంక్షలను విధించాలని రష్యా నిన్న ఐక్యరాజ్య సమితిని కోరింది.

డా॥ అంటోనియో సాలాజార్ ప్రభుత్వ విధానాలను మార్చుటకు ఆంక్షలు విధించాలని రష్యా ప్రతినిధి వెలేరియన్ జోరిన్ అన్నారు.

అంగోలా ప్రజలను నిర్దాక్షిణ్యంగా వెదలగొట్టుట సాలాజార్ రాక్షసత్వానికి ఒక నిదర్శనమనీ, కనుక ఆంక్షలను విధించాలని పోలెండు, బల్గేరియా ప్రతిపాదించిన ముసాయిదా తీర్మానాన్ని బలపరచాలని ఆయనకోరారు.

పోలెండుబల్గేరియాతీర్మానంకన్నా కొంత సరళమైనతీర్మానాన్ని రూపొందించాలని ఆఫ్రోషియా దేశాలు ఇంకా ప్రయివేటు సమాలోచనలు జరుపుచున్నవి.

పోర్చుగీసు ఆంతరంగిక వ్యవహారాలలో సమితి జోక్యం కల్పించుకొనుచున్నదని పోర్చుగీసు ముఖ్యప్రతినిధి హాకోట్ జరిపినప్పటినుండి చర్చలలో పోర్చుగల్ పాల్గొనుటలేదు

అంగోలా వలస సామ్రాజ్యవాదుల నరకం, అచట అన్యాయము, ఆకలి తాండవించుచుండుటేగాకపజలుక్రూరముగా అణచబడుతున్నారని జోరిన్ అన్నారు.

బ్రిటన్, అమెరికా, పశ్చిమజర్మనీ నాటో ఒడంబడిక క్రింద పోర్చుగల్‌కు సైనిక సహాయ మొనర్చుటనుఆయన నిరసించారు.

సిర్పూరు కొట్లాటులకేసు నిందితుల విడుదల

హైదరాబాద్, జన 23

ఆదిలాబాదు జిల్లా సెషన్సుజడ్జి శ్రీ డి. సుబ్బారావు, కాగజ్ నగర్ లోని సిర్ సిల్క్ మిల్లుకు చెందిన శ్రీ కె.వి. నారాయణరావు మరో 13 మంది ఉద్యోగులపై పెట్టబడ్డ దొమ్మీహత్యా నేరాలను నిన్న విచారించి అందరిని విడుదలచేస్తూ తీర్పుచెప్పారు.

పాలిసిక్యూషన్‌తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ వి. శేషగిరి రావు ముద్దాయిల తరపున శ్రీ యుతులు అడివి రామారావు, బి ఏ షరీఫ్ ఎ. వి. ఆర్. కె. మూర్తి వాదించారు. 1930 జూన్ 25 వ తేదీ వుదయము కార్మిక వర్గములోని పాత ముతాకు చెందిన మహబూబ్ అలీ అనే కార్మికుడు మిల్లుగేటు వద్ద వుండగా కొత్త ముతాకు చెందిన యీ నిందితులు చంపాలనే తలంపుతో వానిని బలవంతంగా తమ శాలనికి లాగుకొనిపోయి కర్రలతోను, యినుప ముక్కలతోను తీవ్రంగాకొట్టారని ప్రాసిక్యూషన్‌లో పేర్కొనబడినది. ఈ సమయములో జోక్యం కలిగించుకొన్న పాత ముతాలోని మనుష్యులను కూడ హింసించి వారందరిని ప్రక్కనవున్న కాలువలోకి నెట్టారని దానిలో పడిరించ బడినది కేసువిచారణలో ముద్దాయిలుతమపై చేసిన ఆరోపణలను ఆమోదించ లేదు. ఆరోజు ఉదయం పాత ముతా నిర్వహించ సంకల్పించిన సమ్మెను వ్యతిరేకిస్తూ తాము డ్యూటీకి వెళ్ళే వుద్దేశ్యములో వున్నామని దీనివల్ల ఉభయుల

విషయాలు తెలియకుండా విమర్శించేవాళ్లకు శ్రీమతిఇందిరాగాంధిజవాబు

ప్రగతికి హామీ పడగలది కాంగ్రెసే'

హైదరాబాద్, జనవరి 23

దేశార్థికాభివృద్ధి సాధనకు హామీ పడే దైక్యతా పరిరక్షణకు పూనుకోగల పార్టీ కాంగ్రెసు తప్ప మరొకటి లేదని మాజీ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి సిటీ కాలేజి గ్రౌండ్స్‌లో జరిగిన బహిరంగ సభలో ఉద్ఘాటించింది. కాంగ్రెసుకుకూడా వంకలు ఉండవచ్చు, కాంగ్రెసువారు కూడా మానవ మాత్రులే కాబట్టి పొరబాట్లు చేయవచ్చు. కాని ఈమాత్రం అభివృద్ధి సాధించడానికి ఇతరపార్టీలైతే కాంగ్రెసుకన్న ఎక్కువ పొరబాట్లే చేస్తాయి అని ఆమె పేర్కొన్నది.

కాంగ్రెసు ఎన్నికల ప్రచారసభలో ఉపన్యసించే కార్యక్రమంపై శ్రీమతి ఇందిరాగాంధి నేడు బెంగుళూరునుండి విమానంలో యిక్కడికి వచ్చింది. ముఖ్యమంత్రి సంజీవయ్య దంపతులు ఇతర కాంగ్రెసు ప్రముఖులు ఆమెకు స్వాగతమిచ్చారు.

ఈ సాయంత్రం జరిగిన బహిరంగ సభకు పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పళ్ళంరాజు అధ్యక్షత వహించారు. నగర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బి. రాందేవ్ స్వాగతం పలికారు.

ఇతరపార్టీల విధానాల్ని వివరిస్తూ శ్రీమతి ఇందిరాగాంధి 1943లో బ్రిటిష్ ప్రభుత్వాన్ని బలపరచిరహస్యజీవితము గడుపుతున్న కాంగ్రెసువారిని- తనను కూడా - అరెస్టుచేయించడానికిపూనుకొని దేశానికే ద్రోహంచేసిన కమ్యూనిస్టుపార్టిచరిత్ర నెవ్వరూ విస్మరింపరనీ యీనాడు మళ్ళీ చైనాతోవివాదము సందర్భముగా యావత్తు జాతి ఉద్దేశాన్నీ కమ్యూనిస్టుపార్టీవ్యతిరేకిస్తున్నదనీ అన్నది. హిందూ మహాసభ, జన సంఘం, ముస్లిం ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంస్థల మత రాజకీయాలకు ప్రజలు ఎర కారాదని ఆమె హెచ్చరించింది. స్వతంత్రపార్టీకిఅనుయాయులెవ్వరూ లేరు. అది స్వార్థపరులకూడలి. పన్నులు తొలగిస్తామని చెబుతుంటుంది. అధికారానికి వచ్చే అవకాశం లేదు కాబట్టి అది యేమిచెప్పినా చెప్పవచ్చు అని శ్రీమతి ఇందిర స్వతంత్ర పార్టీ విధానాల్ని విమర్శించింది.

గత 70 సంవత్సరాలుగా త్యాగాలతో సేవలతో కాంగ్రెసు ప్రజల పార్టీగా జాతీయ పార్టీగా రూపొందినది. అయితే ఈనాడు అది త్యాగాలకూ సేవలకూ దూరమై అధికారం కోసం ప్రాకులాడుతున్నదని కొందరు విమర్శిస్తున్నారు. ఈవిమర్శకులు పరిపాలనానుభవం లేనివారు. నిజంచెప్పాల్సివస్తే ఏపార్టీ అధికారంకోసం ప్రాకులాడడం లేదు అని శ్రీమతి ఇందిరా గాంధి పర్కొన్నించింది.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ధన్యవాదాలర్పించారు. ఈ రాత్రి ఆయన శ్రీమతి ఇందిరకు విందు చేశారు. రేపు ఉదయం ఆమె సంగారెడ్డి, మెదక్‌లకువెళ్ళి అక్కడ సభల్లో పాల్గొని సాయంత్రానికి హైదరాబాదుకు వచ్చి విమానంలో ఢిల్లీ వెళ్ళుతుంది.

కార్యక్రమంలో జరిగిన మార్పు ప్రకారం ప్రధాని శ్రీ నెహ్రూ ఫిబ్రవరి 4 న వరంగల్ చేరుకొని అక్కడి నుండి హైదరాబాద్ వచ్చి ఆ సాయంత్రము నిజాంకాలేజి గ్రౌండ్స్ లో జరిగే సభలో ప్రసంగిస్తారని నేడుతెలుస్తున్నది. హైదరాబాద్ నుండి నాగార్జునసాగర్ వెళ్ళి శ్రీ నెహ్రూ బెంగుళూరు వెళ్ళుతారు.

—

మహేంద్రరాజు శకటం మీద బాంబుప్రయోగం

ఖట్మండు, జన 23

జానకపూర్‌లో నిన్న మహేంద్రరాజు ప్రయాణంచేస్తున్న ఒక శకటం మీద ఎవరో బాంబు విసిరారు. అయితే ఎవరికీ ఎట్టిపమాదమూ జరుగలేదు. వెంటనే పలు అరెస్టులు జరిగాయి

తర్వాత మహేంద్రరాజు ఒక పొరసన్మాన సభలో ప్రసంగిస్తూ జాతీయ పునర్నిర్మాణ దళలో ఇలాంటి జాతి వ్యతిరేకశక్తులు ప్రబలినందుకు విచారం వ్యక్త పరిచాడు. ...—

సేలం-బెంగ్లూర్ మీటర్‌గేజిలైను

నిర్మాణానికి మద్రాస్ ముఖ్యమంత్రి ప్రారంభం

సేలం, జనవరి 23

సేలం- బెంగ్లూర్ మీటర్ గేజి రైల్వేలైను నిర్మాణానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీకామరాజ్‌నాడార్ నేడు ప్రారంభోత్సవం జరిపారు. రు. 8 కోట్ల ఖర్చుతో 140 మైళ్ళ పొడవు నిర్మించబడు యీ నూతన లైను 1966లో పూర్తిఅవుతుంది దీని నిర్మాణములో కోరమాండల్ తీర కడ్డలూరు బెంగ్లూర్ మధ్య వృద్ధాచలం, సేలంద్వారా రైళ్ళ రాకపోకలకు వీలౌతుంది.

లంచం తీసుకున్న పరిశ్రమలశాఖ జాయింట్ డైరెక్టర్ పట్టుబడి

హైదరాబాదు, జనవరి 23

రాష్ట్ర వాణిజ్య పరిశ్రమల శాఖ జాయింటు డైరెక్టర్ డా॥ ఆర్. వి. రావును నేడు వంద రూపాయలు లంచం పుచ్చుకుంటుండగా ఆవినీతి నిరోధక శాఖవారు పట్టుకున్నారు.

దంతపు వస్తువుల వ్యాపారస్తుడు శ్రీ రావు అను వ్యక్తి ఒకరు డా॥ ఆర్.వి. రావు నుండి లాభం పొందేని మిత్తంరు. 100 నోటును నేడు ఆయన కార్యాలయములో లంచం ఇవ్వజూపాడు. అంతకుముందు పి ఆ నోటు మీద ఆవినీతి నిరోధక శాఖవారు గుర్తు ఉంచారు. ఆతడు లంచమిచ్చి బయటికి రాగానే ఆవినీతి నిరోధక శాఖాధికారులు లోనికివెళ్ళి డా॥ ఆర్. వి. రావు నుండి ఆ నోటును స్వాధీనం చేసుకున్నారు.

దర్యాప్తు సాగుతున్నది.

(ఎ. ఎన్. ఎస్)

మధ్య సంఘర్షణ యేర్పడిందని వారు తెలియచేశారు.

పాతముతాకు శ్రీ జి. సంజీవరెడ్డి, కొత్తదానికి శ్రీ రాజమల్లు నాయకత్వం వహిస్తున్నారు.

కటక్, కలకత్తాలలో నేతాజీ జయంతి

కటక్, జన 23

నేతాజీబోస్ జన్మస్థలమైనకటక్‌లో నేడు అత్యుత్సాహంతో నేతాజీ జయంతి జరుపబడింది. నేతాజీ జన్మించిన సమయాన్ని సూచిస్తూ నగరంలో పలుచోట్ల టపాకులు ప్రేల్చబడ్డాయి. నేతాజీ భవనంమీద ఉత్కళ్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డా॥ పి. కె. పరీజా జాతీయపతాకం ఎగురవేశారు.

నేతాజీ పుట్టిన సమయం మధ్యాహ్నం 12 10 నిమిషాలకుకలకత్తాలో కూడా నేతాజీ జయంతి సందర్భంగా జాతీయ పతాక ప్రతిష్ఠలు జరిగాయి. కలకత్తాలోని నేతాజీ భవనములో జయంతి సప్తాహానికి సర్వోదయనాయకుడు శ్రీ జయప్రకాశ్ ప్రారంభోత్సవం జరిపారు నేతాజీ కృషికి చెందిన పత్రాలతో నేతాజీ మ్యూజియమును కూడా ఆయన తెరిచారు.

ఇందోర్‌లో మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ పటాస్కర్ నేతాజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు.

కాశ్మీర్ సమస్యపై కెన్నడీమధ్యవర్తిత్వం?

భద్రతా సంఘానికి పోకుండా నిరోధిస్తూ నెహ్రూ, అయూబ్‌లతో ఉత్తర ప్రత్యుత్తరాలు

కరాచీ, జనవరి 23

కాశ్మీర్ సమస్య సంతృప్తికర పరిష్కారానికై కృషి చేసేందుకు ఉభయులకు ఆంగీకారమైన ఒక వ్యక్తి మధ్యవర్తిత్వానికి సమ్మతిస్తారా అనిఅమెరికాఅధ్యక్షుడు కెన్నడీ ప్రధానినెహ్రూకు, పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు వ్రాసినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రతిపాదన నిర్మాణాత్మకమైనదని పాకిస్తాన్ రేడియో వ్యాఖ్యానిస్తూ ఇందుకు ఇండియా అభిప్రాయమేమిటో తెలిసినతర్వాతగాని పాకిస్తాన్ జవాబివ్వదని పేర్కొన్నది.

భద్రతాసంఘంలో కాశ్మీర్ సమస్యను చర్చించాలన్న పాక్ అభ్యర్థన ప్రకారమైనప్పటికి సంప్రదింపులకు అభ్యంతరం ఉండదని పాక్ ప్రతినిధి ఒకరన్నారు.

కాశ్మీర్ సమస్యపై నెహ్రూ-కెన్నడీలమధ్యకూడాఉత్తర ప్రత్యుత్తరాలు సాగుతున్నట్లు ఢిల్లీవర్గాలవల్ల కూడా తెలుస్తున్నది. కాశ్మీర్ సమస్యభద్రతా సంఘం ముందుకురాకుండా అమెరికా ప్రభుత్వం ప్రయోజనకర పాత్ర వహిస్తున్నట్లు అభిజ్ఞులు చెబుతున్నారు కాశ్మీర్ సమస్య ముస్లింసమస్య అంటూ దానికి మతవురంగు పూయదలిచిన పాక్ ప్రయత్నానికి ఐక్య అరబ్ రిపబ్లిక్, సౌదీ అరేబియాలు సుముఖంగా లేవని అక్కడ వర్యటించి వచ్చిన బి.ఎమ్.హెచ్.బి. తయాబ్జి ద్వారా తెలిసింది.

.....

టెహరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు

టెహరాన్, జన 23

ఈ వేళ టెహరాన్‌లో జరిగినప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శన సందర్భముగా కాల్పుల్లో ఒకవిద్యార్థి మరణించాడు, 12 గురు గాయపడ్డారు.

పోలీసులు అనేకసార్లు బెత్తాలు ప్రయోగించారు, పలువురు అరెస్టు చేయబడ్డారు. నేడు కాల్పులు జరిపింది తాముకాదనీ ప్రదర్శకులే కాల్పులు జరపగా ప్రమాదవశాత్తు వారిలోని విద్యార్థియే మరణించాడనీ పోలీసులు చెబుతున్నారు.

దక్షిణఇరాన్‌లోని షిరాజ్‌యూనివర్సిటీ విద్యార్థులు మాజీప్రధాని డా॥ మహ్మద్ మోసాద్ అనుకూల నేషనల్ ఫ్రంట్ పిలుపుపై ఆందోళనకు దిగారు. పరిస్థితి పరిశీలనకు యిరాన్ మంత్రివర్గం అత్యవసర సమావేశం జరిపింది.

లోకసభకు కాంగ్రెసు తొలి విజయం

తిరుచెందూరునుండి పోటీలేకుండా మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కె. గెలుపు

మద్రాసు, జనవరి 23

మాజీ కేంద్ర ఆర్థికమంత్రి శ్రీటి. టి. కృష్ణమాచారి లోకసభకు యేకగ్రీవముగా యెన్నుకోబడినట్లు జనవరి 25న ప్రకటించబడగలదు. ప్రస్తుత జనరల్ యెన్నికలలో ప్రప్రథమముగా లోకసభకు కాంగ్రెసు యీ యేకగ్రీవ యెన్నికతో విజయ యాత్ర ప్రారంభించింది.

శ్రీ కృష్ణమాచారి నామినేషన్ పత్రాలనుదాఖలుచేసిన తిరువందూర్ పార్లమెంటరీ నియోజకవర్గములో నామినేషన్‌లు దాఖలు చేసిన ఇతర అభ్యర్థులందరూ ఉపసంహరించుకున్నారు.

శ్రీ కృష్ణమాచారితో పోటీకినిలిచి నేడు ఉపసంహరించుకున్నవారు ఒక స్వతంత్రపార్టీ ఒక 'నమ్మకమిల్' ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు, ఒక కాంగ్రెసు ప్రత్యామ్నాయ అభ్యర్థి శ్రీ టి.టి.కె. దక్షిణ మద్రాసు లోకసభ సీటుకు కూడా నామినేషన్ దాఖలు చేసి ఉన్నారు అక్కడ కాంగ్రెసు ప్రత్యామ్నాయ అభ్యర్థి శ్రీ సి. ఆర్. రామస్వామి.

—...

నాగప్రాంతానికి స్వాతంత్ర్య సాధన

తనలక్ష్యాలగూర్చి ఫిజో వివరణ

లండన్, జనవరి 23

నాగప్రాంతానికి స్వాతంత్ర్యాన్ని సాధించడానికయి తాను బర్మా కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాల సహాయాన్ని కోరనున్నటుల నాగ తిరుగుబాటు నాయకుడు ఫిజో ప్రకటించాడు.

అయితే ఇట్టి సహాయాన్ని కోరే ముందు తాను ఈ సమస్యా పరిష్కారానికి భారతప్రభుత్వంతో సంప్రదించదలుస్తున్నానన్నాడు. భారత ప్రభుత్వం ఇందుకు సిద్ధపడకపోయే పక్షములో ప్రత్యామ్నాయ పద్ధతుల ఆలోచింపవలసి రాగలదని అన్నాడు. అవసరమయితే తాను సంప్రదింపుల నిమిత్తం భారతదేశానికి వెళ్ళడానికి సిద్ధమేనని నాగాలాండ్‌కు స్వాతంత్ర్యం ఇచ్చినచో భారతదేశం స్వీయ రక్షణకై నాగాలాండ్‌లో కొన్ని సైనికస్థావరాల కలిగి ఉండటానికి గూడా తమకు అభ్యంతరము లేదని ఫిజో తెలిపాడు. నాగాప్రాంత సహజ సంపదల అభివృద్ధికి భారతదేశము తోడ్పడేవిషయం తాను చర్చించడానికు సిద్ధమేనని సూచించాడు.

...—

చంద్రలోకయాత్ర

కొద్ది సంవత్సరాలలో సుసాధ్యం

న్యూఢిల్లీ, జన 23

సోవియట్ రోదసీనౌకల ఛీఫ్‌డిజైనరు ఒక సోవియట్ వైజ్ఞానిక పత్రికలో ఒక వ్యాసంవ్రాస్తూ రాబోవు కొద్ది సంవత్సరాలలోచంద్రగ్రహానికి, సౌరకుటుంబంలోని ఇతర గ్రహాలకూ మనుషులు ప్రయాణం చేయడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఆటోమేటిక్ రోదసీనౌకలు చంద్రగ్రహానికివెళ్ళి అక్కడ దిగుతారు. మరిమి అక్కడ ఒక వైజ్ఞానిక కేంద్రాన్ని నెలకొల్పుతాడు; అక్కడ మనకింతవరకు తెలియని ఖనిజసంపదలగూర్చి తెలుసుకుంటాడు. ఆ తరువాత మనిషికుజశుక్రగ్రహాలకు ప్రయాణం చేస్తాడు. ఇందుకై సమ్మతమైన రాకెట్లు, రోదసీ నౌకలు సోవియట్ దేశానికున్నాయి. దీర్ఘరోదసీ యాత్రలకుఅనుకూలమైన పెద్దనౌకలను నిర్మించవచ్చును అని వ్రాశారాయన.

అహ్మదాబాదులో బొగ్గుకొరత

62 వస్త్రపు మిల్లులు మూతపడు పరిస్థితి

అహమదాబాద్, జనవరి 23

గుజరాత్‌లో బొగ్గు కొరతవల్ల, అహమదాబాదులోని 62 వస్త్రపు మిల్లులను రేపటినుండి మూసివేయటకు అహమదాబాద్ మిల్లు యజమానుల అసోసియేషన్ నిర్ణయించినటులు తెలుస్తున్నది. దీనివల్ల ఒకలక్ష ముప్పదివేల కార్మికులు నిరుద్యోగులవుతారు అయితే నేడు కొంత బొగ్గుచేరడంతో యీ అవాంతర పరిస్థితి మరొక రోజుకు వాయిదా పడింది.

గతవారము నుండి బొగ్గు కొరతవలన ఏర్పడిన క్లిష్టతలను చర్చించుటకు నిన్నఉదయం ఈ సంఘ పాలక వర్గం సమావేశమైనది.

గత శనివారం నాడు అసోసియేషన్ ఇచ్చిన నివేదికలో 41 మిల్లులలో ఒకటి రెండు రోజులకు సరిపోవు బొగ్గుగలదనియు, రాష్ట్ర ప్రభుత్వ మరియు పశ్చిమరైల్వే అధికారుల అశ్రద్ధవలన బొగ్గుసరఫరా సంతృప్తికరంగాలేదనియు బొగ్గునుల్లో బొగ్గు వ్యాగనులను ప్రత్యేక్షించక పోవడము వలన ఈ క్లిష్టత ఏర్పడినదని పేర్కొనబడినది.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఏప్రిల్ 10 వరకు

ద్రాక్ష గుత్తుల వేలం

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, ముకరంజాహి రోడ్, హైదరాబాద్ లోని ద్రాక్ష తోటలో గల ద్రాక్ష గుత్తులను 28-1-62 ఉ॥ 10-0 గం॥ ఎగ్జిబిషన్ కార్యాలయము నందు వేలం వేయబడును. పాటదారులు డిపాజిట్ గా రు. 250/- లను 27-1-62 సా॥ 8-0 గం॥ లోపు చెల్లించవలెను. మిగతా పైకం వేలం అయిన వెంటనే చెల్లించవలెను. తదితర వివరములు ఎగ్జిబిషన్ కార్యాలయం నుండి పొందవచ్చును. (Ex 62—87)

రిపబ్లికు దినోత్సవ సైనిక విన్యాసం

బ్రహ్మాండమైన ఊరేగింపు

న్యూఢిల్లీ, జనవరి 28

రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా జనవరి 26 వ తేదీన ఢిల్లీలో రాజపథంలో జరిగే బ్రహ్మాండమైన ఊరేగింపునకు ముందు నడిచే 12 పనుగులతో ఢిల్లీలోని జంతు ప్రదర్శనశాలకు పండిత నెహ్రూ బహూకరించిన "ఊర్వసి" అన్న గున్న ఏనుగు కూడా ఉంటుంది. "ఊర్వసి" వయస్సుచేత చాలా చిన్నది కావడముచేత విన్యాసాలు చేస్తూ సైనికులు వెళ్లే మార్గములో "ఇండియా గేటు" వరకు ఊరేగుతూ వచ్చాక అక్కడ్నించి దాన్ని జంతు ప్రదర్శనశాలకు ఒక మోటారు ట్రక్కులో తిరిగి పంపించి వేస్తారు

రిపబ్లిక్ దినోత్సవ సైనికవిన్యాసాలు ప్రారంభము కావడానికి ముందు విమానదళాలకు చెందిన రెండు హెలికాప్టర్లు సైనికులు రాజపథంపై పూలు దట్టముగా వెదజల్లుతాయి. భారత దేశములో మొదటిసారిగా తయారయిన రెండు ఇంజన్ల రవాణా విమానము పిటికిముందు ఎగురుతుంది. ఊరేగింపు, సైనిక విన్యాసం ముగిసే ముందు విమానాల్లోంచి వేలసంఖ్యలో రంగురంగుల రబ్బరు, కాగితము బెలూన్లు విడిచిపెడతారు.

రిపబ్లిక్ దినోత్సవాలలో సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఉపాధ్యక్షులు ఫీల్డు మార్షల్ అమీరువంటి అతిథులు కూడా పాల్గొంటారు. బ్రహ్మానుంచి సైనిక, నౌకా, విమానదళాలు అధినర్లతో కూడిన ఒక సైనిక దళాల ప్రతినిధివర్గము సైనిక విన్యాసాలు తిలకించడానికి రాజధానికి చేరుకొంటుంది.

.....

జాతీయ గీతాలాపన

ఆకాశవాణిద్వారా శిక్షణ

న్యూఢిల్లీ, జనవరి 28

పంకజ్ మల్లిక్ మొదలయిన 12 మంది సుప్రసిద్ధ గాయకులచేత జాతీయగీతం పాడించి ఆకాశవాణి ఒక రికార్డు తయారు చేసింది. ఈ 12 మందిలో సంధ్యాముఖర్జీ, శ్యామల్ మిత్రాలు కూడా ఉన్నారు.

జాతీయ గీతము పాడేందుకు స్వయం శిక్షణకయి రూపొందించిన ఈ రికార్డును ఆకాశవాణి ఢిల్లీకేంద్రం ఏ నుంచి రిపబ్లిక్ దినోత్సవ సందర్భముగా జనవరి 21వ తేదీన ఉదయము 10 గంటలకున్నూ, జనవరి 25 వ తేదీన సాయంత్రము 5గం. 10 నిముషములకున్నూ పిల్లల కార్యక్రమంలో ప్రసారముచేస్తారు. ఈ రికార్డు బడి పిల్లల కార్యక్రమములో కూడా ప్రసారముచేస్తారు.

ఈ కార్యక్రమాన్ని కేంద్ర సంగీత విభాగము రూపొందించింది. ఈ రికార్డును ఆకాశవాణి కలకత్తా కేంద్రములో శ్రీ నీహారరంజన్ సింగ్, కలకత్తాకు చెందిన టైప్ ప్రకాష్ గోష్‌ల పర్యవేక్షణక్రింద తయారుచేశారు.

రైల్వేలకు సహాయపడుట మీ క్లెయిముల నివారణకు సహాయపడుటే!

సాధారణ వ్యాపారపు వస్తువులు మరియు వివిధ రకముల వస్తువులుగల అనేక ప్యాకెట్లు క్లెయిము చేయకుండా మరియు రైల్వేలకు సంబంధించకుండా తరుచుగా మా వద్ద పడివుండుట సంభవించుచున్నది. దీనికి కారణము అర్థరహితముగాను, తప్పుగాను అడ్రసుల గుర్తించుటే. కావున దిగువ నుదాహరించిన ప్రకారం అనుసరించి జాతికి మరియు వ్యాపారమునకు "నష్టములు" సంభవించకుండా వుండుటకు రైల్వేలకు సహాయపడవలెనని కోరనైనది.

విదేశములో పంపించువారు లేక తీసుకొనే వారి పేరు మరియు పూర్తి అడ్రసు గుర్తించుచు ప్యాకేజీల లోపలి భాగమున ప్యాకింగ్ స్లిప్‌ను ఉంచవలెను.

పూర్తి పెద్దక్షరములలో చేరవలసిన స్టేషన్ పేరు సరిగాను అర్థమయ్యే విధముగాను ప్యాకేజీలపైన వ్రాయవలెను.

ప్యాకేజీలపైనగల పాత మార్కులు తుడిచి వేయవలెను

ప్యాకేజీలు తడిసి చెడిపోకుండా వుండుటకు పీస్ గుడ్స్ బేల్స్ లోపలి ప్యాకింగ్ గట్టివాటర్ ప్రూఫ్ లేక కనీసపు గేజ్ "800" అల్కథేన్ ఫిలిమ్‌తో తగినంత గట్టిగా ప్యాక్ చేయుట.

క్లెయిముల నివారణకు మరియు వ్యాపారమునకు జాతికి నష్టము కలుగకుండా రైల్వేలకు సహాయపడండి.

సెంట్రల్ మరియు వెస్టర్న్ రైల్వేలు

స్థవ సం॥ పుష్య ౮॥ చవితి
పూర్తి. పూ ఘ తె 4-1
ఉ వ 9-36 ము: 11-44 వరకు
(శాలివాహన శకము: 4-11-1883)
24-1-1962 బుధవారము

"నరనుత విను మీ సప్త స్వరూపములు పురుషులండు సంయమివరులీ పురుషులు గూడిన సృష్టికి వెరవరులది సంఘటిలదు వేర్పడిరేనిన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

24 జనవరి 1962

బుధవారము

క్షయ వ్యాధి నిరోధక చర్యలు

—(౨)—

కొద్ది రోజుల క్రిందట బెంగుళూరు నగరములో క్షయ వ్యాధి నిరోధక కార్యకర్తల సమావేశ మొకటి జరిగినది. నాలుగు రోజులపాటు జరిగిన యీ సమావేశమునందు దేశములోని పలు ప్రాంతముల యందలి క్షయవ్యాధి నిరోధక కార్యకర్తలు పరస్పరము తమ తమ అనుభవాలను, అభిప్రాయాలను ఒకరికొకరు తెలుపుకొనుటకు అవకాశ మేర్పడినదని చెప్పవలెను. ఇంతే కాకుండా యీ సమావేశ చర్చల ఫలితముగ క్షయవ్యాధి తీవ్రతను గురించి సమగ్రమైన సమాచారము దేశ ప్రజలకులభించుటకు వీలు కలుగుచున్నది. మనదేశములో గడచిన కొన్ని సంవత్సరాలయందు మలేరియా, ప్లేగు తదితర వ్యాధులు యెంత మట్టుకు అరికట్టబడినవో అంతమట్టుకు క్షయవ్యాధి అరికట్టబడలేదు. దేశములో ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాలయందు క్షయవ్యాధి తీవ్రముగా నున్నది. మనకు స్వాతంత్ర్యము లభించిన తరువాత వివిధ పథకాల ద్వారా క్షయవ్యాధి నిరోధనానికి బహుముఖమైన కృషి జరుగుచున్నప్పటికిని యింకను జరుగవలసినది యెంతయో గలదని చెప్పవలెను. బెంగుళూరులో జరిగిన క్షయవ్యాధి నిరోధక కార్య కర్తల సమావేశములో ప్రస్తుతము క్షయవ్యాధి నిరోధక కార్యక్రమములో యెదురగుచున్న చిక్కు సమస్యలు అనేకము చర్చించుట జరిగినది.

మన దేశములో క్షయవ్యాధి ప్రజారోగ్యమునకు తీవ్రమైన ప్రమాదకర శత్రువుగా పరిణమించినది. ప్రజలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయరోగ తీవ్రతను, వ్యాపకమును జాగ్రత్తగా గమనించ వలసిన అవసరము యెంతో కలదు. భారత దేశములో నేడు దాదాపుగా అరవై అయిదు లక్షల మంది క్షయవ్యాధి పీడితులున్నట్లు అధికారిక అంచనాలవలన తెలియుచున్నది. ఇది చాలా పెద్దసంఖ్య. ఇంతమంది జనులు భయంకరమైన క్షయరోగ గ్రస్తులగుట మిక్కిలి ఆందోళన కలిగించెడి విషయము. క్షయవ్యాధి సోకినవారికి చికిత్స చేయుటకు తగినన్ని సౌకర్యములు మనదేశమున లేవని యే చెప్పవలెను. నేడు మనదేశములోని క్షయవ్యాధి చికిత్సా కేంద్రాలలో ముప్పదివేలమందికి మాత్రమే వైద్య సదుపాయాలు కల్పించబడినవి. మిగిలిన క్షయరోగులు వైద్య సౌకర్యాలు లేక బాధపడుచున్నారని భావించ వలసియున్నది. ఇట్టి రోగుల వలన అంటు వ్యాధియైన క్షయరోగము యింకను వ్యాపించుటకు అవకాశముగలదు కావున ప్రజారోగ్యమును కాపాడు దృష్ట్యాగూడా యీ రోగులకు చికిత్సాకేంద్రాలను విరివిగా స్థాపించవలసిన ఆవశ్యకత కలుగుచున్నది.

గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యముగా ప్రజలలో నిరక్షరాస్యత, అజ్ఞానము యెక్కువగా ప్రబలియున్నచోట క్షయ వ్యాధి ఉద్ధృతముగా నున్నట్లు పరిశీలనల వలన తెలియుచున్నది. ఎందుకనగా అజ్ఞానముచేత మూఢాచారాలచేత ప్రజలలో చాలామంది క్షయవ్యాధి నిరోధక చర్యలకు తగిన సహకారము నిచ్చుటలేదు. కేంద్ర ప్రభుత్వము ప్రారంభించిన బి. సి. జి. టీకాల ఉద్యమానికి యెదురయిన ప్రతిఘటనను యిందుకు తార్కాణముగా పేర్కొన వచ్చును. అక్షరాస్యత అత్యధికమైన కేరళ రాష్ట్రములో క్షయవ్యాధి నిరోధనము సత్వరముగా విజయవంతమయిన దనియును, నిరక్షరాస్యత అత్యధికమైన మధ్య ప్రదేశ్ రాష్ట్రములో క్షయవ్యాధి యింకను ప్రబలముగా నున్నట్లును తెలియుచున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచవర్ష ప్రణాళికల ద్వారా క్షయవ్యాధి నిరోధానికి ప్రశంసనీయమైన కృషి జరుపుచున్నవని చెప్పవచ్చును. బి. సి. జి. టీకాల పథకముక్రింద యిప్పటి వరకు దాదాపుగా పదహారు కోట్ల యాభై లక్షల మందిని పరీక్షించుట జరిగినది; ఆరుకోట్ల యాభై లక్షల మందికి బి.సి.జి. టీకాలుగూడ యివ్వబడినవి. అయితే యిటీవలనే ప్రకటించబడినలక్ష్మణస్వామి మొదలియార్ కమిటీ నివేదికలో కోరినట్లు ప్రతి జిల్లా కేంద్రములోను ఒక క్షయవ్యాధి చికిత్సా కేంద్రమును స్థాపించుట యెంతో అవసరము. అంతేగాక మన దేశములో ప్రస్తుతమున్న చికిత్సా కేంద్రాలను అభివృద్ధి పరచి సత్వర భవిష్యత్తులో లక్షమంది రోగులకు వైద్య సదుపాయములను, సౌకర్యములను కలిగించే యేర్పాటు చేయుట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తత్క్షణ కర్తవ్యముగా భావించ గలవని ఆశించుచున్నాము.

—

రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా

డా. మూల్పూరి రంగయ్య చే

ఏలూరు, జనవరి 28

ప్రముఖ కాంగ్రెసు వాది డా. మూల్పూరి రంగయ్య ఎం. ఎల్. ఏ; రాష్ట్ర కాంగ్రెసు సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఆయన ఈ సందర్భములో చేసిన ఒక ప్రకటనలో తాము తమ సతీమణి (శ్రీమతి చుక్కమ్మ) గత మూడుదశాబ్దాలుగా కాంగ్రెసును అంటిపెట్టుకొని వుండి దేశానికి ప్రజలకు యథోచితముగా సేవచేశామని, కాంగ్రెసు నిర్వహించిన ప్రతి జాతీయోద్యమములోను పాల్గొని జైలుశిక్షలకు గురిఅయినామని పేర్కొన్నారు. కాంగ్రెసు ఎన్నికల సంఘము అభ్యర్థులను నిర్ణయించుటలో కీలుకున్న నిర్ణయాలపట్ల నిరసనగా తాను రాజీనామా యివ్వవలసివచ్చిందని ప్రకటనలో వివరించారాయన.

—

ఇద్దరు నేరస్తుల అరెస్టు

ఖమ్మం, జనవరి 28

సాధుపాటి రాఘవులు అతని సోదరుడు రామలోటి నిన్న మధిర పోలీసులచే అరెస్టుచేయబడినారు. వీరు పేరు వడసిన అంతర్ రాష్ట్రీయ నేరస్తులు.

కాంగ్రెస్ ప్రభుత్వం త్రాచుపాముట

లైసెన్సులు పర్మిట్లు దానికోరలని

శ్రీ సి. రాజగోపాలాచారి

కోయంబుత్తూర్, జనవరి 28

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని త్రాచుపాముగాను పర్మిట్లు లైసెన్సులు దానివివపు కోరలుగాను ఇక్కడపోల్చారు. స్వతంత్ర పార్టీ భూమిశిస్తు రద్దును కోరుతున్నా చిన్నపూర్వక మయిన పన్ను నను వేయడానికి తమకు ఎట్టి అభ్యంతరము లేదన్నారుపిరు.

—

డొమినికన్ రిపబ్లిక్‌కు 25 మిలియన్ డాలర్ల పరపతి

వాషింగ్టన్, జనవరి 28

డొమినికన్ రిపబ్లిక్‌కు 25 మిలియన్ డాలర్ల అత్యవసర పరపతిని కలుగచేస్తూ యు. యస్. అధ్యక్షులు కెన్నడీ ఉత్తర్వుచేశారు.

పండ్లకరవుడి క్షుణ్ణిల్లా నిరంకుశత్వాన్ని అనుభవించిన పిమ్మట ప్రజాస్వామ్యాన్ని స్థాపించుటకై డొమినికన్ రిపబ్లిక్ తీసుకున్న చర్యల కెన్నడీ ప్రశంసించారు

—

కమ్యూనిస్టుల రాజీనామాలు

నల్లగొండ జిల్లాలో

నల్లగొండ, జనవరి 28

ఇంతకుక్రితం మిర్యాలగూడెం తాలూకా, కామారెడ్డిగూడెంనుండి 8 మంది కమ్యూనిస్టులు మరియు దేవరకొండతాలూకా నుండి 80మంది కమ్యూనిస్టులు రాజీనామా పెట్టి కాంగ్రెసులో చేరుటకు దరఖాస్తులు పంపుకున్న విషయం పాఠకులకు విదితమే.

నల్లగొండజిల్లా కాంగ్రెసు ఆఫీసుకు చేరిన సమాచారమునుబట్టి కల్లాలచర్వు గ్రామంనుండి 27 మంది కమ్యూనిస్టులు పార్టీ! రాజీనామా చేశారు. మరియు కామారెడ్డిగూడెం నుండి మరిఇద్దరు 1. ముత్యాలు 2, వెంకయ్య అనేవారు పార్టీ సభ్యత్వాలకు రాజీనామా యిచ్చారు.

—

సిద్దిపేటలో ప్రాతిపదిక విద్యా వారోత్సవాలు

సిద్దిపేట, జనవరి 28

సిద్దిపేట బేసిక్ ట్రైనింగ్ స్కూలులో ప్రాతిపదిక విద్యావారోత్సవాలను ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. జగన్నాథము ఈ నెల 20వ తేదీన ప్రారంభిస్తూ సంఘంలో సహజీవనం, వైవిధ్యములో ఏకత్వసాధనమే ప్రాతిపదిక విద్యాలక్ష్యాలని, ఉపాధ్యాయుడు తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి సంఘంలో సముచితస్థానం పొందవలెనని ఉద్బోధించిరి.

సభాధ్యక్షుడు శ్రీ వై.వి.యస్. ఆచార్యులు మాట్లాడుతూ ఆదర్శ ఉపాధ్యాయుడు సాధారణ జీవితమునకు అలవడవలెనని సూచిస్తూ ఉపాధ్యాయుని జీవితాభివృద్ధికి ప్రభుత్వము కృషి చేయుచున్నదనీ ప్రతి ఉపాధ్యాయుడు నిస్వార్థుడై, నిష్కాముడై మెలగవలెననీ బోధించిరి.

.....

అమెరికా ఉన్నతాధికారి భార్య ఆత్మహత్య

న్యూఢిల్లీ, జన 28

అమెరికా సాంకేతిక సహకార మిషన్ కార్యాలయానికి సంబంధించిన ఒక అధికారి భార్య శ్రీమతి జెనెమెకాలిక్ (44) నిన్న మధ్యాహ్నం బాత్ రూమ్‌లో చనిపోయి రక్తపుమడుగులోపడియున్నది. ఈమె ప్రక్కన 32 పిస్తోలు కలదు.

ఈమెకు నలుగురు పిల్లలు కలరు. ఒక బాలుడు బాలిక ఇక్కడనే ఉంటున్నారు మిగతా ఇద్దరు అమెరికాలోనే ఉంటున్నారు.

ఈమె ఆత్మహత్య చేసుకొనినట్లు తలచబడుచున్నది.

ఈమె ఒక లేఖ పిల్లలకు, రెండవది భర్తకువ్రాస్తూ తన కారోగ్యం కుదిరే సూచనలు లేవు కావున ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు పేర్కొనినది.

...—

ఇబ్రహింపట్నం తాలూకా వర్తక సంఘానికి వార్షికోత్సవం

హైదరాబాదు, జనవరి 28

ఇబ్రహింపట్నం తాలూకా వర్తక సంఘ వార్షిక సమావేశం గత నెలలో జరిగింది. శ్రీయుతులు కొత్తూరు సీతయ్యగుప్త ఎం.ఎల్.ఏ. జూలూరి విశ్వేశలింగం, తారాచంద్ అగర్వాల్, ప్రత్యేకాహ్వానంపై సమావేశానికి హాజరైనారు. వర్తక సంఘఅధ్యక్షుడు కార్యదర్శులుగా శ్రీయుతులు బెల్లెయాదయ్య, కడియాల చిన్న బసవప్ప ప్రభృతులు యెన్నికైనారు. మరో 40 మంది సభ్యులుగా ఎన్నికైనారు.

"అయ్యో అయ్యో, సుక్కూ సుక్కూ ... ..."

జాతాభాని క్లబ్‌లో అడుగుపెట్టే సరికి ఓ మూల వాజమ్మ కూర్చొని బుజాలుఎగరవేస్తూ "ఇంగ్లీసంతోషం" ప్రకటిస్తున్నాడు. ఏమిటి విశేషమని అడిగాను,

"స్వతంత్రపార్టీవారికి ఉన్న ఒక్క హెలికాప్టరూ వాడుకోడానికి వీలు లేకుండా ప్రభుత్వంవారు పైలెట్ లైసెన్స్ ఇవ్వలేదట; అయ్యో అయ్యో సుక్కూ, సుక్కూ....." అన్నాడు. ఒరిస్సా ముఖ్యమంత్రి బిజయానంద పట్నాయక్ గారికి సొంత విమానమే ఉన్నట్లు పేపర్‌లలో చదివాను, మరి స్వతంత్రపార్టీ హెలికాప్టర్‌కు లైసెన్సు యివ్వకపోవడం మంచిదేనా? ఇందుకా వీడు చంకలు ఎగరవేసేది?

స్వతంత్రపార్టీని హెలికాప్టర్ల పార్టీ అనీ, రాజాలపార్టీ అనీ ఊరికే ఉత్తపుణ్యానికి అడిపోసుకుంటున్నారాయె. కాదన్నా అన్నప్పటికి వినడం లేదు. ఈ పరిస్థితులలో ఆ ఉన్న హెలికాప్టర్‌కే లైసెన్స్ ఇచ్చిఉంటే ఎంత గలభా అయిపోయేదో, ఎంత ప్రచారము సాగేదో! అందుకని గవర్నమెంటువాళ్ళు దానికి లైసెన్స్ ఇవ్వకపోవడమే స్వతంత్రపార్టీని హెలికాప్టర్ల పార్టీ స్థాయినుండి అన్ని పార్టీల మాదిరి జీవులపార్టీగా మార్చడమన్న మాట. ఇది మంచి దేగా, అందుకే సుక్కూ సుక్కూ...

పైగా రాజాల పార్టీ అంటారూ? ఉన్న ఒక్క రాజాజీని చూసి ఓర్వలేక రాజాలపార్టీ అంటే సరిపోయిందా? ఒక్క హెలికాప్టరుండే సరికి హెలికాప్టర్ల పార్టీ, ఒక్క రాజాజీ ఉండే సరికి రాజాలపార్టీ అవుతుందా? హెలికాప్టరెలాగూ వాడడంలేదు కాబట్టి ఆ అపభ్యాతిపోయినట్లే ఇక రాజాల పార్టీ అన్న అపభ్యాతి పోగొట్టుకోడానికి రాజాజీని ఎన్నికలలో పోటికి పెట్టనేలేదు. అందుకే అయ్యో అయ్యో సుక్కూ సుక్కూ ...

అసలు స్వతంత్రపార్టీ అంటే గిట్టక పోవడానికి బలమయిన కారణం ఒకటుంది. కాంగ్రెసుతోనే అన్ని పార్టీలలోనూ కార్యకర్తలు ఎక్కువ నాయకులు తక్కువ. కాని స్వతంత్రపార్టీ పూర్తిగా నాయకుల పార్టీట. అందులో వాయకులస్థాయికి తగ్గి బ్రతికేవాళ్ళే లేకపోబట్టి మిగతాపార్టీలన్నింటికీ అదంటే కన్నెర్ర. దేశ మంతటా అనుభవజ్ఞులయిన నాయకులందర్నీ మూటకట్టిపెట్టిన నాయకుల పార్టీ కావడంతో స్వతంత్రపార్టీ అంటే -అమ్మో- ప్రతివారికీ గుండె బెదురుట, పైగా ఆ పార్టీ నాయకులపార్టీ అని స్పష్టంగా తెలియడానికి దాని అధ్యక్షులు కూడా "నాయకులు" అసలు అందుకోసమే శ్రీనాయకుల్ని స్వతంత్రపార్టీ అధ్యక్షులుగా ఎన్నుకున్నారట ఇవేమీ తెలుసుకోకుండా స్వతంత్రపార్టీ అటువంటి పార్టీ, ఇటువంటి పార్టీ అని విమర్శించేవాళ్ళంతా ఎన్నికలలో- అయ్యో అయ్యో సుక్కూ సుక్కూ...

మా వాజమ్మ ధోరణి మీకు తెలుసుగా, ఇలా పోతూనే ఉంటుంది-

నాయకుల మర్యాద నాయకులకు తెలుస్తుందిగాని మా మూలు లీడర్ పార్టీలకేమి తెలుస్తుంది? అందుకనితర పార్టీల వాళ్ళైనా సరే లీడర్లయిన వారితో పోటీపడరాదని స్వతంత్రపార్టీ నిర్ణయించుకుంది లీడర్ పార్టీ హుందాతనం కేడర్ల పార్టీలు ఎలాఅర్థం చేసుకోగలవు? అంతస్పష్టంగా చెప్పినప్పటికీ యీ కాంగ్రెసు వాళ్ళు స్వతంత్రపార్టీ లీడర్‌లతో పోటీపడడం మానేశారా? వాళ్ళ పార్టీలో ఉన్న వాళ్ళంతా లీడర్ లేకదా, కాబట్టి ఆ పార్టీ అభ్యర్థు లెవళ్ళతో పోటీపడినా లీడర్‌ల సంప్రదాయంగాని లీడర్‌ల హుందాతనంగాని లీడర్‌ల ఔదార్యం గాని లేనట్లే నెహ్రూను లీడరుగా ఒప్పుకుంది. సంజీవరెడ్డిని లీడరుగా ఒప్పుకుంది, కనీసం అందుకు కృతజ్ఞతగానైనా ఈ ఇద్దరూ కలిసి రంగాజీకి కాంగ్రెసు పోటీ తొలగించరాదూ? రంగాగారు ఏళ్ళనిలీడర్లుగా గుర్తించిందేనికి? ప్రతిఫలంగా వీళ్లు మాత్రం రంగాను తిరుగులేని లీడరుగా గుర్తించవద్దూ? అసలు కాంగ్రెసుకు ఆమాత్రం మర్యాద తెలుసుటండీ? అయ్యో అయ్యో సుక్కూ సుక్కూ...

ఇప్పుడింతకూ కర్మకాలి లీడర్‌లు కానిది లోకసభ స్పీకర్ అనంతశయనమయ్యంగార్, రక్షణ మంత్రి కృష్ణమీనన్. ఆమాటకువస్తే ఎక్కడస్వతంత్రపార్టీ అభ్యర్థిఉంటే అక్కడ ఎన్నికల రంగంలో ఉన్నవాళ్ళంతా లీడర్‌లు కానట్టేలెక్క. ఒక చిన్న సందేహం పీడిస్తోంది. స్వతంత్రపార్టీ అభ్యర్థుల్ని నిలపని ప్రతి నియోజకవర్గంలోఉన్న ప్రతి అభ్యర్థీ లీడరేనా? స్వతంత్రపార్టీ ధర్మమాఅని యీవిధంగా నైనా కేడర్లు లీడర్‌లుగా ప్రామోట్ కావడం దేశానికంత లాభమో చూడండి!

ఏ పార్టీతోనూ పొత్తుకుదుర్చుకోని స్వాతంత్ర్యంఉన్న స్వతంత్రపార్టీ అవధర్మంగా అక్కడక్కడ కమ్యూనిస్టు పార్టీతో చేతులుకలుపుతున్నదని గిట్టనివాళ్ళెవరో పుకారులేపారు. అయినా ఈ మధ్యనే భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని శాస్త్రసదృశంతో చూస్తున్న కమ్యూనిస్టు పార్టికి విదేశాంగ విధానంతోటే చుక్కెదురు అయ్యే స్వతంత్రపార్టికి పొత్తుకుదరడంకన్నా సహజీవనం ఇంకోటుందా? కృష్ణమీననే దేశానికి లీడరనే కమ్యూనిస్టు పార్టికి, అసలతడు లీడరేకాదనే స్వతంత్రపార్టికి కుదిరిన పొత్తును చూసైనా అమెరికా, రష్యాలు బుద్ధి తెచ్చుకోవాలి, ఇంకో రహస్యము విన్నారా? ముఖ్యంగా అమెరికా, రష్యాలకు బుద్ధిచెప్పడం కోసమే స్వతంత్రపార్టీ కమ్యూనిస్టు పార్టీతో ఎక్కడయినా కలిసినా కలుస్తున్నదను కొంది. ప్రపంచశాంతిలక్ష్యంతోచేస్తున్న యీ పనిని ఆసరాగా చేసుకొని గిట్టని వాళ్లు విష ప్రచారం చేస్తే మాత్రం- స్వతంత్రంగఉన్న పార్టీ ఏమైనాచెయ్యవచ్చు- ఏమన్నా లెక్కా?

రైతులకూ వర్తకులకూ స్వాతంత్ర్యములేని యీదేశం ఒకదేశమేనా? కోఆపరేటివ్ ఫార్మింగ్ అంటూ రైతులను, ఇన్‌కంటాక్స్, సేల్స్‌టాక్సులంటూ వర్తకుల్ని పీడించేదేశంకూడా ఒకదేశమేనా? భూమిశిస్తు తొలగిస్తామనడం ఎంతమనతచూడండి. ఆమాట అనడంలోనే స్వతంత్రం ఉంది, పన్నుల పీడ ఉండరాదనడంలోనే స్వతంత్రం ఉంది, కోఆపరేటివ్ ఫార్మింగ్‌నువ్యతిరేకించడమే ఒక స్వతంత్రం సహకారమంటేనే ఒకళ్ళకొకళ్ళు ఒదిగి ఒదిగి బ్రతకడం. ఆ సర్దుబాట్లు ఆ బిడుగు బ్రతుకులూ లేకపోవడం స్వతంత్రం కాక మరేమిటి? సహకారం బానిసత్వానికి దారి. ఒకరికి పన్నులు చెల్లించడం మాత్రం బానిసత్వం కాదు? అందుకే అయ్యో అయ్యో సుక్కూ సుక్కూ...

కేడర్ల వాదరబందీలేకుండా లీడర్లు స్వతంత్రంగా వ్యవహరించగల యుగం వచ్చింది కాబట్టే స్వతంత్రపార్టీస్థాపించబడింది ఒకరంటే, కాదు, స్వతంత్రపార్టీ స్థాపన ద్వారా లీడర్లు కావడానికి షార్టుకట్ దొరికిందని ఒకరన్నారు- వీళ్ళంతా గిట్టనివాళ్ళే అయిఉంటారు. ఏమయినా ఒక్కటి మాత్రం నిజం; స్వతంత్రపార్టీలో చేరండి, లీడర్‌లు కండి! అనేంచిన ఆ శాఖం గం!! ఇన్నాళ్ళూ దేశానికి ఒకే ఒక "రైతు బాంధవుడు" ఉండేవాడు. కాని స్వతంత్రపార్టీ స్థాపన పిమ్మట కోఆపరేటివ్ ఫార్మింగ్ దాస్యంనుండి రైతులకు విముక్తి సాధించే ఉద్యమములో ప్రతి స్వతంత్రపార్టీవ్యక్తీ రైతుబాంధవుడే అవుతున్నాడు. పట్టణ నియోజక వర్గాలలోని ఓటర్ల మీటింగులలో కూడా కోఆపరేటివ్ ఫార్మింగ్‌ను గురించిన రైతుబాంధవ ప్రచారమే. కాంగ్రెసు ఇన్నేళ్ళు పరిపాలనచేసి సాధించచూస్తున్నది అధికార విశేంద్రీకరణ మాత్రమే! కాని అధికారం లేకపోయినా రైతు బాంధవత్వాన్నీ నాయకత్వాన్నీ విశేంద్రీకరిస్తున్నది స్వతంత్రపార్టీ!!

మరి అదుకేనండీ, స్వతంత్రపార్టీ సుక్కూ సుక్కూ ...

అయ్యో అయ్యో సుక్కూ సుక్కూ ... మా వాజమ్మ "ఇంగ్లీసంతోషం" ప్రకటిస్తున్న మైమరపులో నేను వెళ్ళిపోయింది కూడా వాడికి తెలియదు!

డా॥ ఎన్. రామ్‌లాల్‌కు టీచర్సు గిల్డువీడ్కోలు

రాష్ట్ర విద్యాశాఖాధికారి పదవీ విరమణ సందర్భంలో

హైదరాబాదు, జనవరి 28

హైదరాబాదులోని వివిధ ఎయిడెడ్ ప్రయివేట్ స్కూళ్ళ టీచర్లగిల్డ్ సంస్థ ఆధ్వర్యాన నిన్న సాయంత్రం నగరంలోని నానక్‌రాం భగవాన్‌దాస్ కళాశాలలో జరిగిన సభలో రాష్ట్ర విద్యాశాఖాధికారి పదవినుంచి విరమించిన డా॥ ఎన్. రామ్‌లాల్‌కు ప్రయివేట్ ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయులు వీడ్కోలు యిచ్చారు. వీడ్కోలుసభకు గిల్డు అధ్యక్షులు శ్రీఆర్. నారాయణస్వామి అధ్యక్షతవహించారు. అంట నగరాలకు చెందిన సుమారు వెయ్యిమంది ఉపాధ్యాయులు,విద్యాశాఖాధికారులు హెడ్మాష్టర్లు ప్రయివేటు విద్యాసంస్థల పాలకవర్గ సభ్యులుసభకు హాజరైనారు.

డాక్టర్ రామ్‌లాల్ స్థానే రాష్ట్ర విద్యాశాఖాధికారిగా నియమితులైన శ్రీ వి. సి. వామన్‌రావుకు సభలో స్వాగత మీయబడినది.

డా॥ ఎన్. రామ్‌లాల్ ఉపాధ్యాయులు తమపట్ల చూపిన ఆదరణకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యాస్థాయి పడిపోకుండా కాపాడి దానిని ఇనుమడింపచేయడం ఆకలితో అల్లాడే ఉపాధ్యాయులవల్ల కాదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేస్తూ ప్రయివేటు మేనేజిమెంట్లుఉపాధ్యాయుల పరిస్థితులను మెరుగుపరచుటకై శ్రద్ధతీసుకోవాలని సలహా ఇచ్చారు. శ్రీవామన్‌రావు తమకు సంస్థచేసిన గౌరవానికి వుచిత రీతిని సమాధానంచెప్పారు.

గిల్డు తరపున డా॥ రామ్‌లాల్‌కు వీడ్కోలు పత్రం శాలువ అందచేయబడినవి. గిల్డు కార్యదర్శి శ్రీ ఎస్. వి. రామన్ అతిథులకు సభికులకుస్వాగతం చెప్పారు. సంస్థ సంయుక్త కార్యదర్శి శ్రీశాస్త్రి వందన సమర్పణ చేశారు.

.....

దక్షిణ మండల పోలీసు దళం

ఫిబ్రవరి రెండవ వారంలో కేంద్ర దేశీయాంగ మంత్రిచే ప్రారంభోత్సవం

కోయంబత్తూరు, జన 28

మద్రాస్, మైసూర్, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలు ఒక్కొక్కటి రెండు పోలీసు బట్టలప్రకారం దక్షిణమండల పోలీసు దళానికి అంపశాయని మద్రాస్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నేడిచట తెలిపారు

అత్యవసర పరిస్థితిలో సహాయపడేందుకుగాను యేర్పాటు చేయబడు యీ దక్షిణ మండల పోలీసు దళానికి ఫిబ్రవరి రెండవ వారంలో కేంద్ర దేశీయాంగమంత్రి శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రారంభోత్సవం జరుపుతారు.

...—

పుల్లిబౌలీలో జాతీయ సమైక్యత ఆధ్యాత్మిక పునరుద్ధరణసంస్థశాఖ

హైద్రాబాద్, జన 28

డా॥ నరసింహారావు అధ్యక్షతన యీనెల 21న పుల్లిబౌలీలో జరిగిన ఒక సమావేశంలో జాతీయ సమైక్యత ఆధ్యాత్మిక పునరుద్ధరణసంస్థశాఖ పుల్లిబౌలీలో యేర్పాటు చేయబడినది. కేంద్ర సంస్థ కార్యదర్శి శ్రీ వెంకటచలం సుల్తాన్‌బజార్ శాఖ కార్యదర్శి శ్రీ శ్రీనివాసరావుప్రభృతులు సంఘ ఆశయాలను లక్ష్యాలను సభికులకు వివరించారు. ఈ క్రింది వారు శాఖా సంఘ కార్యవర్గానికి యెన్నికైనారు. అధ్యక్షులు ద్వారకానాథ్ అయ్యంగార్, ఉపాధ్యక్షులు శ్రీ లక్ష్మణాచారి, శ్రీ ఎం. శ్రీనివాసాచారి, శ్రీ మార్తాండ్‌రావ్ వాల్వేకర్ అర్గనైజింగ్ సెక్రటరీలు, శిగురుకార్యవర్గ సభ్యులు యెన్నికైనారు.

సాలజార్ నియంత్రృత్వము అంతమొందితే

పోర్చుగల్‌తో స్నేహసంబంధాలు సాధ్యమని శ్రీ వి. కె. కృష్ణమీనన్ ప్రకటన

బొంబాయి, జనవరి 28

సాలజార్ నియంత్రృత్వం పోర్చుగల్‌లో అంతరిస్తే ఆదేశంతో భారత దేశం స్నేహ సంబంధాల నెలకొల్పుకొనడం సాధ్యంకాగలదని రక్షణ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ అన్నారు.

అంతర్జాతీ

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

గురువారం జనవరి 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడ వలె, 8-00ఆం-వా, 8-15 హిం-వా, 8-30 త్యాగరాజ ఉత్సవము, 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 మాధ్యమికపాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 స్త్రీలకు (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాద్ వి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 3-00 త్యాగరాజ ఉత్సవము, 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 ఉర్దూలో కార్యక్రమము, 7-30 రాష్ట్ర విశాలవేదిక, లేసన్ విద్యావిధానము, రూపకం, 7-45 హైదరాబాద్ వి వలె, 8-30 ఢిల్లీనుండి రిలే, 8-40 రేడియో న్యూస్ రీల్, 8-50 విరామ సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 జాతీయ కవి సమ్మేళనము: రేడియో సమీక్ష, 11-00 త్యాగరాజఉత్సవము 12-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 వ యొలిన్ యుగళం: పి. కుప్పుస్వామి, వి.బి. కనకదుర్గ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 ఎ. ఎమ్. మాడిక్య శర్మ. వీణ, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎ. ఎమ్. మాడిక్య శర్మ: వీణ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 5-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5 30 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం. 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 త్యాగరాజ ఉత్సవము, 8-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం-వా, 9-15 లలిత సంగీత్, ఎస్. విజయలక్ష్మి, 9-30 హైదరాబాద్ ఎ వలె, 12-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

867. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 త్యాగరాజకృతులు: నేదునూరి కృష్ణమూర్తి, 8-00 ఆం- వా, 8-15 హిం- వా, 8-30 త్యాగరాజఆరాధన ఉత్సవము, (తిరువయ్యారునుండిరిలే) 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లలిత సంగీతము, 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 త్యాగరాజ కృతి: టి. బృంద, టి. ముక్త 1-30 ఆంగ్లంలో 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 3-00 త్యాగరాజ ఉత్సవము, (తిరువయ్యారు నుండి రిలే), 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు.6-15గ్రామస్థులకార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30ప్రసంగం (హైదరాబాదు నుండి రిలే), 7-45 త్యాగరాజ ఉత్సవము (తిరువయ్యారునుండిరిలే) 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 ఢిల్లీ నుండి రిలే, 8-50 లలిత సంగీతం, 9-00 ఆం-వా, 9-15 ఫిల్మ్ సంగీతం, 9-30 ఢిల్లీ నుండి రిలే, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.



జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-13

4 వ సంయుక్త వారం

సుభవ వారి: **బికారి రాముడు**

తా: కాంతారావు, పి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, సీత.

సాగర్ హైదరాబాద్ ప్రతిరోజు 8 ఆటలు: 2-45, 6-15, 9-30.
చిత్రా సికింద్రాబాద్ ఆటలు: 6-15, 9-30.
మార్కండేయ వరంగల్
—సుందర్ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

జనరల్ ఎన్నికలలో కాంగ్రెసువిజయానికి కృషి

చేయాలని ఆయుర్వేదీయులకు రాష్ట్రీఆయుర్వేద మహామండలి కార్యదర్శి విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 23

ఆంధ్రప్రదేశ ఆయుర్వేద మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజ మోహన్ యీక్రింది ప్రకటన చేయుచున్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యసంపాదించిన కాంగ్రెసుపార్టి 15 సంవత్సరములనుండి భారతదేశాన్ని పాలించుతూ, అనేక విషమ పరిస్థితులను ఎదుర్కొంటూ, దేశాభివృద్ధికి చేసినకృషి చరిత్రాత్మకమైనది. ప్రపంచములో సంపాదించిన పలుకుబడి ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరములలో లిఖించగలది స్వాతంత్ర్యంవచ్చిన తరువాత ఆయుర్వేదాభివృద్ధికి కాంగ్రెసు చేకూర్చిన అపూర్వమైన ప్రయోజనములు ఆయుర్వేదోద్యమ చరిత్ర నెరిగిన వారికి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి అభ్యర్థనచు పురస్కరించుకొని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక చట్టం రూపొందించి ఆయుర్వేద, యునాని, ప్రకృతి, హోమియో వైద్యులకు రిజిస్ట్రేషను చేసింది. ఇది ఇరువది ఏండ్లుగా నిలచిపోయిన గడ్డు సమస్య; కాంగ్రెసు పరిపాలనలో నివారింపబడింది. ఇంకా ఇప్పటి ఆంధ్రతెలంగాణా, ఆయుర్వేద బోర్డులను విలీనంచేసి ఆంధ్రప్రదేశ్ బోర్డును ఏర్పరచి, పుళయ ప్రాంతములలో మిగిలిన ఆయుర్వేద, యూనాని, ప్రకృతి, హోమియో వైద్యులను రిజిస్ట్రేషను జరుపుటకొక చిత్తుచట్టాన్ని తయారుచేసింది. ఎన్నికల అనంతరం అమలునకు రానున్న కార్యక్రమ మది. ఆంధ్రప్రదేశ్ లో ఆయుర్వేదీయులు ఆరోగ్య ప్రచారము చేయుటకు జి. ఒ. యం యస్. నెం. 2266 ప్రకటించి రెండు వేల ఆరోగ్య కేంద్రములు స్థాపించుటకు, గురుకులములు నిర్వహించుటకు అవకాశం యిచ్చింది. అంతియే గాక గ్రామాలలో ఉచిత వైద్యశాలలు స్థాపించుటకు జి. ఒ. యం. యస్. నెం. 266 ప్రకటించి కార్యాచరణకు పూనిక వహించనున్నది ఇట్టి ప్రధాన కార్యక్రమములు సంపూర్ణముగా అమలు జరుపుటకు, ప్రజారోగ్యావసరములకు ఆయుర్వేదం ప్రధాన వైద్యమని నిరూపించి ఆయుర్వేద వికాసమునకు తోడ్పడుమని అభ్యర్థించుటకు సంకాంగ్రెస్ పార్టినే గెలుపొందాలి. ఆయుర్వేద వైద్యులు మాత్రమేగాక ఆయుర్వేద అభిమానులును కలసి, మంచి ప్రచారముచేసి ప్రజలచే ఓట్లు యిప్పించాలి. సంఘీభావముతో చేయవలసిన యీ గురుతరమైన కార్యక్రమానికి ఆయుర్వేద, యూనాని, ప్రకృతి, హోమియో వైద్యులు అందరుకలసి కాంగ్రెస్ పార్టికే ఓట్లుయిచ్చి, ఇప్పించి ఆయుర్వేదీయుల గణ్యత ఋజువు చేయవలసిన సమయం సద్వినియోగ పరచవలసినదని కోరుచున్నాను.

జర్మన్ భాషలో భగవద్గీత

స్టర్ గార్టు(డాడ్). జన 23

క్రిస్మసు పండుగకు ముందుగానే సకాలములో స్టర్ గార్టులోని హోప్స్ గంధర్ ప్రచురణాలయము సంస్కృత, జర్మన్ భాషలలో భగవద్గీతను ప్రచురించింది. ఇది స్టర్ గార్టు నగర రచయితచే అనువదింపబడి భారతీయ వైజ్ఞానిక మిత్రులకు బహూకరింపబడింది. పశ్చిమ జర్మనీలోని ఇండో జర్మన్ సంఘ సభ్యులచే ఇట్టి భగవద్గీతా సుద్రణము చాలా కాలముగా కోరబడింది. దీనికి పీఠిక డాక్టర్ టి. ఆర్. అనంతరామన్ అనే బెంగుళూరు రచయిత వ్రాశారు ఈయన గత సంవత్సరము పశ్చిమ జర్మనీలో ఉపన్యాసాలిచ్చినందువల్ల, చాలా మంది జర్మనులకు బాగా తెలుసు. ఈ పీఠికలో భారతీయుల ఆధ్యాత్మిక సాంప్రదాయాలు ఆధునిక విమర్శనా జ్ఞానముతో మేళవింపబడ్డాయి. ఈ పుస్తకములలో భగవద్గీతాసారమంతా సంగ్రహంగా అనువాదముతో కూడా సంస్కృత పదాలతో, లాటిన్ లిపిలో వ్రాయబడింది. అందువలన ఈ మహాగ్రంథంలోని మూల భావాలు పాఠకులకి తెలుసుకొనేటందుకు సాధ్యపడింది.

పశ్చిమ బెర్లిన్ వ్యాపారసంస్థకు ఇండియానుండి గొప్ప ఆర్డరు

న్యూఢిల్లీలో జరిగే అంతర్జాతీయ పారిశ్రామికోత్సవములో అనేక పశ్చిమ జర్మనీ పారిశ్రామిక సంస్థలు పాల్గొన్నవి. అందులో "బెలిఫంక్స్" కంపెనీ కూడా కలదు. ఈ కంపెనీలో వైర్ లెస్ టెలిగ్రాఫీ, రేడియో ఇంజినీరింగ్ సామానులు ఉత్పత్తి అవుతాయి. ఈ ఉత్సవ సందర్భములో ఈ కంపెనీ, ఇండియా రైల్వేలకు కావలసిన కాంపౌండు కేబిల్ చాలా మైళ్ళ పొడుగుది సప్లై చేసేటందుకు ఒప్పుకొని ఆర్డరు తీసుకొంది ఈ విషయము పశ్చిమ జర్మనీలో బాగా ఆమోదింపబడింది. (యు-పి-యస్)

పంచదార తయారీలో లభించే పిప్పి

పశుగ్రాసానికి కొత్తపదార్థం

న్యూయార్క్, జనవరి 23

పంచదార శుద్ధికి పనికివచ్చే ఒక కొత్త ప్రయోగపద్ధతినుంచి పశువులకు మంచినత్రజని పూరిత ఆహారం లభించే పిప్పి మిగులుతుంది. అమెరికా వ్యవసాయశాఖ ఈ ప్రయోగం జరిపింది ఇది పశువులకు పుష్టికరమైన ఆహారమని పశుగ్రాసనిపుణులు అంటున్నారు. కొన్నిపదార్థాలలో నత్రజని పదార్థాన్ని హెచ్చించగలిగిన అమోనియా కతి సెట్టుగా అది తిన్న పశువులకు నరాల బలహీనత వచ్చింది ఈ కొత్తవాటిలో అటువంటిదేమీ లేదని తేలింది.

ఇటువంటి మామూలు పదార్థాలలో కంటే ఈ కొత్తదానిలో నత్రజని పాలు ఎక్కువగాఉన్నది. ఈ కొత్త శుద్ధి పద్ధతిలో అయోన్- మార్పిడి విధానాన్ని అనుసరించటం ఇందుకు కారణం, పోర్టోరికోలో ఒక కంపెనీ దీనిని వ్యాపార రీత్యా తయారు చేస్తున్నది.

బొగ్గుగని పరిశ్రమకు విద్యుత్ సరఫరా

పరిశీలక బృందం నియామకం

న్యూఢిల్లీ, జనవరి 23

తృతీయ ప్రణాళికా కాలంలో దేశంలో బొగ్గుగని పరిశ్రమకు ఎంత విద్యుత్తు అవసరమవుతుందో గణించేందుకు భారత ప్రభుత్వం ఒక పరిశీలక బృందాన్ని నియమించింది.

కేంద్ర ఇరిగేషన్, విద్యుత్తు మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ పి. పి. అగర్వాల్ యీ బృందానికి సమావేశకర్త. తృతీయ పంచవర్షప్రణాళికా కాలంలో బొగ్గుగని పరిశ్రమకు అవసరమయ్యే విద్యుత్తును సరఫరా చేసేందుకు తీసుకోతగు చర్యలను కూడా యీ బృందం సూచిస్తుంది.

ఈ బృందంలో ఇతర సభ్యులు వీరు:- శ్రీ టి ఎస్. ఇద్నోనీ, కేంద్ర జల, విద్యుత్ సంస్థ సభ్యులు; శ్రీ ఛెడీలాల్, కేంద్రఉక్కు, గనులు, ఇంధన మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి; శ్రీ ఎ. జామన్, బొగ్గు కంట్రోలరు; శ్రీ బలవంత్‌సింగ్ నాగ్, ప్రణాళికా సమితి సలహాదారు; శ్రీ వి. కళ్యాణ సుందరం, ప్రణాళికా సమితిలో ఖనిజాలశాఖ డైరెక్టరు.

ఒక నెలలోగా యీ బృందం తమ నివేదికను సమర్పిస్తుంది.

శ్రీ ఎస్. వి. కృష్ణారావు అకాల మృతి

హైదరాబాదు, జన 23

ఈ నెల 16వ తేదీన మద్రాసులో యువ చిత్ర దర్శకుడు శ్రీ ఎస్. వి. కృష్ణారావు (27) చనిపోయారు.

వీరిదర్శకత్వాన తయారైన 7 తెలుగు,తమిళ చిత్రాలు బాక్సాఫీస్,హిట్ అయినవి. వారు అలీబాబా నలుబది దొంగలు, ఆడజన్మ, ముందడుగు, అలుమగలు, కన్నకొడుకు మొదలగు చిత్రాలకుదర్శకత్వవహించియుండిరి.

పశు ప్రదర్శనం క్రీడా పోటీలు

గద్వాలలో వచ్చేనెలలో

గద్వాల, జన 23

వచ్చే నెల 11 వ తేదీన యిక్కడ జరిగే జాతర రథోత్సవ సందర్భంలో స్థానిక పురపాలక సంఘ ఆధ్వర్యాన పశు ప్రదర్శనము, కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు నిర్వహించబడతాయి. జాతర కార్యక్రమాలు వచ్చే నెల 8 వ తేదీనుంచి పారంభమవుతాయి.

ఈ క్రీడా పోటీల నిర్వహణకై మున్సిపల్ చైర్మన్ శ్రీ డి కె సత్యారెడ్డి అధ్యక్షతన ఒక సన్నాహ సంఘం యేర్పాటు చేయబడినది. ఈ క్రింది వారు సంఘ కార్యవర్గానికి యెన్నికైనారు. ఉపాధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పి. సుబ్బారెడ్డి (మున్సిపల్ వైస్ చైర్మన్). ఎ.కృష్ణమూర్తి వి. సత్యనారాయణరెడ్డి మరో 8మంది సభ్యులుగా యెన్నికైనారు.

కరీంనగరం నుండి "వాణీలోకం" పక్షపత్రిక

కరీంనగర్, జన 23

కరీంనగరం నుండి "వాణీ లోకం" తెలుగు పక్షపత్రిక ఫిబ్రరి మొదటి వారములో వెలువడుతుంది. ఈ పత్రికకు ప్రధాన సంపాదకులు ఆంధ్ర తెలంగాణా ఉన్నత పాఠశాలల విద్యార్థి సంఘ ప్రధాన కార్యదర్శి, జిల్లా యువజన, గ్రంథాలయ నాయకుడు సాహిత్యవేత్త శ్రీ యం. వి. నర్సింహారెడ్డిగారు నిర్వహించుచున్నారు.

విద్యార్థులలో సాహితీ చైతన్యం, ప్రజలలో రాజకీయ సాంఘిక చైతన్యము కలిగించే ముఖ్యోద్దేశముతో తీయబడుచున్నది.

సుగర్ ఫ్యాక్టరీ మజ్దూర్ సభ కార్యవర్గం

నిజామాబాద్, జనవరి 23

సుగర్ ఫ్యాక్టరీ మజ్దూరుసభ సర్వసభ్య సమావేశము మొన్న జరిగి శ్రీ ఎస్. వి గిరి అధ్యక్షులుగా ఈసంవత్సరము కొరకు ఎన్నుకొనబడినారు.

ఉపాధ్యక్షులు శ్రీ ఎం ఎ సలాం, మరియు శ్రీ వి. జి. నరసింగరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ మొహమ్మద్ ఇస్తాఖురుద్దీన్, సహాయకార్యదర్శులు శ్రీ హెచ్. కె అస్తానా మరియు శ్రీ ఎస్. జయరాం ఫాటక్, కోశాధికారి శ్రీ సయ్యద్ మహమూద్ ప్రధాన ఆర్గనైజింగ్ కార్యదర్శి: శ్రీ మెహ్మద్ గౌజుద్దీన్ మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శులు శ్రీ ఎం తిరుమలరావు, శ్రీ బాల ఆశీర్వాదం మరియు శ్రీ సయ్యద్ హఫూజ్ అలీ ఎన్నికయినారు.

జూబిలీహాలు వాడకం

హైదరాబాద్, జనవరి 23

హైదరాబాదు పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబిలీహాలు, రాష్ట్ర ప్రభుత్వము అధ్యక్షాన జరిగే ముఖ్యమైన సభలు, సమావేశాల కొరకు మాత్రమే ఉద్దేశించబడినప్పటికి ఇప్పటివరకూ నగరములోని యూనియన్ ప్రభుత్వ కార్యాలయాల ఆధ్వర్యంలో జరిగే కొన్ని కార్యక్రమాలకూ అలాగే కొన్ని ప్రయివేటు సంస్థల పక్షాన జరిగే కార్యక్రమాలకు కూడా దీనిని ఇవ్వటం జరుగుతున్నది.

ఈహాలు నిర్వహణకు అయ్యే భారీ ఖర్చుల దృష్ట్యా దీని వాడకానికి సంబంధించి ఇప్పుడు ప్రభుత్వము దిగువ విధంగా ఆదేశించింది:-(1) ప్రయివేటు సంస్థల విషయంలో అనుసరిస్తున్నట్టుగానే యూనియన్ ప్రభుత్వ కార్యాలయాలకు కూడా జూబిలీ హాలులో కానీ, దాని ఇతర భవనములలోకాని సభలు, సమావేశాలు జరుపుకోటానికి అందుబాటును బట్టి అనుమతించాలి. (2) భవనాన్ని నాడుకున్నందుకు ఒక రోజు లేదా అంతకంటే తక్కువకాలానికి రూ. 100ల చొప్పున అద్దెవసూలు చేయాలి. అంతేకాక విద్యుచ్ఛక్తి ఛార్జీలు, ఫర్నిచర్ అద్దె ఛార్జీలు కూడా తీసుకోవాలి.

దక్షిణభారత హిందీ ప్రచారసభ కేరళ శాఖ

ఎర్నాకులంలో యేర్పాటు

ఎర్నాకులం, జనవరి 23

శ్రీ వేమూరి ఆంజనేయశర్మదక్షిణ భారత హిందీప్రచారసభ కేరళ శాఖకు కేంద్ర సభ ప్రధాన ప్రత్యేకాధికారిగా నియమించబడ్డారు. కేరళ హిందీసభ ప్రధాన కార్యాలయం ఎర్నాకులంలో ఉన్నది. కేరళ దేశములోని హిందీ కార్యకర్తలలో అభిప్రాయ భేదాలు ఏర్పడి కోర్టులో దావాలవరకు పోవడంవలన కేంద్ర సభ కార్యవర్గము కేరళ హిందీ సభ కార్యవర్గాన్ని రద్దు చేసింది. శ్రీ ఆంజనేయశర్మ కృషివలన తగాదాలు చాలావరకు సమసిపోయినవి ఎర్నాకులంలో కార్యాలయం సక్రమంగా పనిచేయడం ప్రారంభించింది.

రీజినల్ రిసెర్చి లేబొరేటరీలో చోరి

5 గురు అరెస్టు

హైదరాబాద్, జనవరి 23

ఈ నెల 16 వ తేదీన రీజినల్ రిసెర్చి లేబొరేటరి నుండి కేబుల్సు, కాపర్ వైరు సీసపు వైరును దొంగిలించిన ఐదుగురిని మొన్న ఉస్మానియా యూనివర్సిటి పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సూర్యప్రకాశ్‌కు, సబ్ ఇన్స్పెక్టరులు శ్రీ ఎల్. ఎం. రెడ్డి శ్రీ శ్రీనివాస్ ఈ కేసులో సహాయపడ్డారు

చిక్కడపల్లి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం

హైదరాబాదు జన 23

ఫిబ్రవరిలో జరుగు అష్టగ్రహ కూటమి రెండు ఫలితాల నివారించుటకు ఈ నెల 25 వ తేదీనుండి 27 వ తేదీవరకు శ్రీనివాసపురం (చిక్కడపల్లి) శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో విష్ణు సహస్రనామ పారాయణం, నవగ్రహ జపములు మరియు యజ్ఞములు జరుగును.

దేవాలయాధికారులచే, శివాలయాలలో రుద్రాభిషేకాలు, విష్ణు ఆలయాలలో సహస్రనామ జపం, నవగ్రహాలకు నవగ్రహ పూజలు నలుపాలని ఆయా దేవాలయాలకు సూచనలివ్వబడినవని తెలుస్తున్నది.

బరోడాలో చలిగాడ్పులకు ఇద్దరి మృతి

బరోడా, జనవరి 23

గుజరాత్ ప్రాంతములో గత రెండురోజుల నుండి వీచుతున్న చలిగాడ్పులవల్ల ఇక్కడ ఇద్దరు చనిపోయినటుల పోలీసు సమాచారము అందింది. చనిపోయిన ఇద్దరిలో ఒకరు స్త్రీ, రెండవవ్యక్తి పురుషుడు.

టాగూర్ చిత్రాలు, గ్రంథాలు

బెల్గ్రేడ్‌లో ప్రదర్శనం ప్రారంభం

న్యూఢిల్లీ, జనవరి 23

బెల్గ్రేడ్‌కు సమీపములోగల ప్రజా విశ్వ విద్యాలయంలో విశ్వకవి టాగూర్ ఫొటోగ్రాపులు, చిత్రాలు, పుస్తకాల వాల్లవ ప్రదర్శనం 1962 జనవరి 18వ తేదీన ప్రారంభమైంది. ఈ ప్రదర్శనం ప్రారంభోత్సవ సందర్భముగా పాశ్చాత్య బాణీలో శ్రీ టాగూర్ గీతాలు పాడారు. "తోటమాలి" మల్లి అన్న టాగూర్ గ్రంథము నుంచి కొన్ని రచనలు కూడా పఠించారు.

శ్రీ టాగూర్‌పై ఒక చలనచిత్రం కూడా ప్రదర్శించారు.

బొంబాయికి చలిగాడ్పు

బొంబాయి, జనవరి 23

బొంబాయినగరం చానిపరిసరాలు నిన్న గూడా చలిగాడ్పులకు గురయినవి. చలిగాడ్పులు బొంబాయి ప్రాంతములో వీచుతూ వుండబట్టి నేటికి మూడురోజులు. తీవ్రమయిన చలివల్ల సాయంత్రం కాగానే వాణిజ్య వ్యాపారాలు మందగిస్తున్నాయి. ఉష్ణోగ్రత సాధారణ స్థితికన్నా పడుడిగ్రీలు తగ్గింది.

ఎన్నిక ప్రసారాలు

ఎన్నికల ప్రధాన కమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 23

ఎన్నికల ప్రధాన కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం 1962 జనవరి 17వ తేదీన తాను జరిపిన పత్రికా గోష్ఠిని గురించి క్రింది ప్రకటనచేశారు:

"అన్ని పార్టీలనూ సమానముగా పరిగణించి ఎన్నిక ప్రసారాలకు కేటాయించిన కాలంలో వాటన్నిటికీ సమవాటా ఇవ్వాలని ప్రజాసోషలిస్టుపార్టి సూచించిందని నేను అన్నట్లు జనవరి 17వ తేదీన నేను జరిపిన పత్రికా గోష్ఠిని గురించి వార్తా పత్రికలలో వెలువడిన వార్తలనుబట్టి తెలుస్తోంది. ఇది పరాకున అన్నమాట. దీనిని నేను సరిదిద్ద గోరుతున్నాను. నిజానికి ఈ సూచనను ఎన్నిక ప్రసారాలను గురించి గతనెలలో నేను తొలిసారిగా వివిధపార్టీల ప్రతినిధులతో చర్చించినప్పుడు, ఒకటి, రెండు ఇతర పార్టీల ప్రతినిధులు చేశారు. వివిధ పార్టీలకు సమయం కేటాయించడానికి గత ఎన్నికలలో ఆయా పార్టీలకు వచ్చిన ఓట్ల సంఖ్య సరియైన ఆధారం కాగలదని ప్రజా సోషలిస్టుపార్టీ అభివ్రాయం. సమయం కేటాయించడములో వారి ప్రస్తుత సూచనలివి:-

వివిధపార్టీలు నిలబెట్టే అభ్యర్థుల సంఖ్య పరిశీలన సహాయకారి కాదు. శాసనసభలలో ఆయా పార్టీలకు ఇప్పుడుగల సంఖ్యాబలానికి గత ఎన్నికలలో వాటికి వచ్చిన ఓట్ల సంఖ్యకు ఎక్కువ విలువఇవ్వాలి."

పానేరువు వాసవాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు

ఫోన్ నెం.4412

హైదరాబాదు, జనవరి 23

(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్తి బియ్యం	52-00 54-00
సుజ్జలు	55-50 57-50
నెం. 19 నెంబర్లు	48-00 53-50
దొడ్డు బియ్యం	50-00 52-00
గర్కలు	51-00 58-00
వానకరాంలు	56-00 57-50
బంగారు తీగెలు	70-00 78-00
గొట్టెబియ్యం	43-00 46-00
24 నెంబర్లు	69-00 72-00
ఎస్.కె.కె. బియ్యం	69-00 71-00
కొత్తసాంబర్లు	61-00 67-50
పాతసాంబర్లు	72-00 84-00
కుసుమ బియ్యం	61-00 68-00
పచ్చజొన్నలు	84-00 87-00
చట్టి జొన్నలు	85-00 88-50
తెల్లజొన్నలు	42 00 45-00
వనుపు	121-00 132-00
కందులు పెద్దవి	40-00 43-50
కందులు చిన్నవి	85-00 89-00
మినుములు	65-00 68-00
సెనగలు	47-00 49-00
పెసలు	42-00 45-50
ఉలవలు	26-00 30-00
తెల్లం	25-00 28-00
మిరపకాయలు	70-0 180-00
చింతపండు	87-00 125-00
పుల్లిగడ్డ	10.00 14 25
యెల్లిగడ్డ	90-00 100-00
తెల్లనువ్వులు	108-00 125-00
అముదాలు	68-00 69-00
ధనియాలు	58-00 62-00
కుసుమలు	47-00 58-00
యిలాతిపల్కు పెద్దది	97-00 105-00
యిలాతిపల్కు సం॥ 18	78-00 83-00
బన్సి గోధుమలు	64 00 69-00
శర్బతి గోధుమలు	55-00 62-00
పత్తిగింజలు	84 00 87-00
కందిపప్పు పెద్దది	59-00 60-00
కందిపప్పు చిన్నది	52-00 58-00
సెనగపప్పు	58.00 59-00
మినుపపప్పు	87-00 89-00
పెసరపప్పు	59-00 60-00
పల్కునూనె 10 కిలో	19.00 19.12
కల్నిపిండి	28-75 24-00
అనుములు	37-00 40-00

ఈ ప్రచారము యీ రోజు అయిన ధరలువ్రాయించినాము గిట్టినవసరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

వెండి బంగారు ధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు

ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, జనవరి 23

బంగారం 10 గ్రాం	119-57
ఆర్నోక్ చీప్ ,,	120-25
నవరణ	97-00
వెండి (1కిలో గాంధర)	211-00

హైదరాబాదు రోటరీ క్లబ్

ఆధ్వర్యాన ఇంటర్నేషనల్ సర్వీసు కమిటీ యీనెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని ఇంజినీర్ల ఇన్‌స్టిట్యూట్‌లో "ఇన్‌టు దేర్ షూస్" సమావేశం యేర్పాటు చేసింది. సమావేశాన్ని రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం పి. పాయ్ ప్రారంభించి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ సమావేశంలో విశ్వశాంతి పరిరక్షణకయి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చలు జరుగుతాయి. అమెరికా, రష్యా, ఫ్రాన్సు, అరబ్ రిపబ్లిక్ ఆఫ్రికా, బ్రిటన్, పైవా ఇండియా, పాక్ దేశాలకు చెందిన వారివలె యిక్కడి వక్తలు యీ చర్చలో పాల్గొంటారు.

గొప్ప వేలం అమ్మకములు

ఇసామియా బజార్‌లో గణపతి భవన్ వెనుకవున్న ఇల్లు నెం. 4-6-54 నుండి 59 వరకు 26-1-62 ఉ॥ 10-30 గం.

జాంబాగ్‌లో దారూషిఫా "తమసుఖ్‌ఖాన్‌పుల్"లోని రెండంతస్తుల భవనం నెం. 22-1-159, 160. ని 26-1-62 సా॥ 3-30 గం.

యాకుత్‌పుర జాగ్రిమాన్‌వాడి, నాగరాంపల్లిలో నెం 19-7-272 ఇంటిని 28-1-62 ఆదివారం ఉ॥ 8-00 గం. మరియు ఉప్పుగూడ స్టేడియం గ్రౌండ్ ఎదుట అజీంకాటేజ్ పేరుగల ఇంటిని వైశాల్యము 400 చ. గ. గల దానిని స్వాధీనముతో 28-1-62 ఆదివారం ఉ. 10-00 గం. వేలం వేయబడును.

ఆంధ్రప్రదేశ్ ఆక్షనీర్స్,

ఇసామియా బజార్.

త్యాగరాజోత్సవాలు

ప్రభుత్వ సంగీత నృత్యకళాశాలలో

విజయవాడ, జనవరి 23

స్థానిక ప్రభుత్వ సంగీత, నృత్యకళాశాల ఆవరణలో ఈనెల 25, 26 తేదీలలో త్యాగరాజస్వామి, ఉత్సవాలు, ప్రజాస్వామ్య ఉత్సవాలు జరగును 25 వ తేదీ ఉదయం 8 గం॥ లకు పూజ. 9 గం॥ లకు బృందగానం, పంచరత్న సంకీర్తన మరియు పాటకచేరీ జరుగును సాయంత్రం 6 గంటల నుండి శ్రీ. ఎస్. రాజశేఖరం గాత్రం, శ్రీ ఎ. మల్లికార్జునశర్మ వయొలియన్, శ్రీ ఎం. రాధాకృష్ణ రాజు మృదంగము, శ్రీ ఎన్. రామయ్య ఘటవాద్యం వినిపిస్తారు. 26వ తేదీ ఉదయం 8 గం॥లకు జండావందనము జరిగి పిల్లలకు మిఠాయి పంచిపెడుతారు.

చిలుకూరిదేవాలయంలో లక్ష దీపోత్సవం

హైదరాబాదు, జనవరి 23

గండిపేట సమీపంలోని చిలుకూరులో వేంచేసివున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో యీనెల 8 వ తేదీనుంచి లక్ష దీపమహోత్సవం నిర్వహించబడుచున్నది. ఈ కార్యక్రమం షుమారు రెండునెలలపాటు జరుగగలదని దేవస్థాన ధర్మకర్త విద్యాభూషణం, చి॥ మా॥ వెంకట రాఘవాచార్యులవారు తెలియచేశారు. దీనికొరకు 80 దర్బాలనూనె కావలసివున్నదని యీ సందర్భంలో భగవద్భక్తులంతా తమ శక్తికొలది మానె రూపంలోగాని ద్రవ్యరూపంలోగాని స్వామివారి కైంకర్యంలో తోడ్పడవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు.

11 వ సంయుక్త వారము

సుబోధ్ ముఖర్జీస్

జంగ్లీ (ఈస్టుమ్యాన్ కలర్)

దిల్‌షాద్ హైదరాబాద్ ప్రతిరోజు 3 ఆట

కార్యదర్శి కార్యాలయం

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్

హైదరాబాదు

తే॥ 23-1-1962

హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ 1962-63 సంవత్సర బడ్జెట్ అంచనాలనుగూర్చి స్థాయీసంఘ సూచనలను పరిశీలించుటకు యింతవరకు వాయిదాపడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశం 1962 జనవరి 29 సోమవారం సాయంత్రం 3 గంటలకు మరియు 1962 జనవరి 30 మంగళవారం సాయంత్రం 3 గంటలకు దారుల్‌షఫా లోని మున్సిపల్ కార్పొరేషన్ హాలులో జరుగును.

సం. కార్యదర్శి

మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాదు.

26-1-62 శుక్రవారం సా॥ 2-30 కు

గొప్ప విడుదల

ఉజ్వల పౌరాణిక గాథా చిత్రం.

శ్రావ్యమైన పాటలు, సొంపైన నృత్యములుగల వినోదరస చిత్రం.

భాస్కర్ ప్రొడక్షన్స్

మోహినీ రుక్మాంగద

(ఏకాదశీ మాహాత్మ్యం) (తెలుగు)

తా: జమున, జాలయ్య, రేలంగి, సూర్యకాంతం, బాలసరస్వతి, శాంతారావు, కృష్ణకుమారి, మిక్కిలినేని.

దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. సంగీతం: ఘంటసాల.

ఒకే పర్యాయం

అశోక్ హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ వెంకటలక్ష్మి ఖమ్మం

—ఈస్టిండియా విడుదల.

జంటనగరాలలో

జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవంరోజున

12-30 గంటలకు బ్రహ్మాండమైన విడుదల

...ఉత్తమమైన ప్రయోజనాత్మక చలనచిత్ర సంప్రదాయంతో.....

.....గొప్ప నటీనట సమ్మేళనంతో వెండితెరకు తేబడింది.....

బి. ఆర్. ఫిల్మ్స్ వారి:

'ధర్మపుత్ర'

తారాగణం:- మాలాసిన్హా, శశికపూర్, రెహమాన్, ఇంద్రాణిముఖర్జీ, మనోమోహన్‌కృష్ణ, తబస్సుమ్, దేవన్, రోహిత్, నిరూపరాయ్.

నిర్మాత: బి. ఆర్. చోప్రా దర్శకుడు: యష్‌చోప్రా

మాటలు: అక్తర్-ఉల్-ఇమాన్

పాటలు: సాహిర్.

సంగీతం: ఎస్. దత్తా.

జమ్రుద్ మహల్ (పూర్తి ఏర్‌కండిషన్ హాల్) హైదరాబాద్. మినర్వా సికింద్రాబాద్.

ప్రతిరోజు రెండు థియేటర్లలో 4 ఆటలు:

12-30, 3-30, 6-30 మరియు 9-30 గం॥

ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్ గలదు.

—మూవీస్ ప్రయివేట్ లిమిటెడ్ రిలీజ్.

నైనితాల్‌లో విపరీతంగా మంచు పాతం

ఆల్మోరా, జనవరి 29

నైనితాల్, ఆల్మోరా, రాణిఖేట్ పౌన్లలో గతసాయంత్రం తీవ్రమంచు పాత ముండింది. గతసాయంత్రం 7 గంటలవరకు ఆల్మోరాలో 3 అంగుళాలు, నైనితాల్‌లో 6 అంగుళాలు మంచుపాతముండింది. ఆల్మోరా, రాణిఖేట్, నైనితాల్ పరిసరాల్లోని పర్వతశిఖరాలపై 9 అంగుళాలమందం మంచు కురిసింది. ముక్తేశ్వర్, రాంగర్‌లో నిన్న సాయంత్రం 4 గంటల నుండి విపరీతంగా మంచు కురియుచున్నది.

.....

టాంగనీకాదేశీయ, అంతర్దేశీయ విధానాలు

మార్పుండదని నైరేరే ప్రకటన

టాంగానీకా జనవరి 28

టాంగానీకా ప్రధానిగా నిన్న పదవీవిరమణచేసిన జూలియస్ నైరేరె విలేఖరులతో మాట్లాడుచు నూతన ప్రభుత్వదేశీయ, అంతర్దేశీయ విధానాల్లో మార్పుండదని వెల్లడించారు.

అధికారపక్షమైన టాంగనీకా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ (టాను) పార్టీని పటిష్టపరచు వుద్దేశంతో తాను ప్రధానమంత్రి పదవికి రాజీనామా నిచ్చి నూతన ప్రభుత్వానికి అవకాశం కల్పించానని నైరేరె తెలిపారు. నూతన ప్రభుత్వానికి ప్రజలు, ఉద్యోగులు సహాయ పడాలని ఆయన అభ్యర్థించారు.

నూతన ప్రధానిగా రష్దీకవావా అధికారం నిన్ననే స్వీకరించాడు. జూలియస్ నైరేరెకు గవర్నర్ జనరల్ సర్ రిచర్డు టర్నుబుల్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగిందని వార్తిద్దరు అరెస్టు చేయబడినారని కొన్ని విదేశీ పత్రికలు ప్రచురించుటను నైరేరె ప్రస్తావించి యిట్టి దుష్ప్రచారానికి బాధ్యులెవరో తెలుసుకుని కఠినచర్య తీసుకోదలచామనిచెప్పారు తన సహచరులతో దీర్ఘసమాలోచనలు జరిపిన తర్వాతే నైరేరె రాజీనామా యిచ్చారట.

ఒకపటిష్టమైన రాజకీయ సంస్థను రూపొందించి తద్వారా ప్రభుత్వ ప్రణాళికలను ప్రజలకు ప్రజాభీష్టాన్ని ప్రభుత్వానికి తెలుపుతు టాంగానీకాలో దారిద్ర్యమును, అవిద్యను, అనారోగ్యాన్ని నిర్మూలించుటే తాను రాజీనామా నిచ్చుటకు ముఖ్యోద్దేశమనీ నైరేరె చెప్పారు.

8 వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రాజసులోచన, ఇ. వి. సరోజ

దీపక్ మహల్ హైదరాబాద్

2-30, 6-00 9-30 గం॥

రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్

—నవయుగ రిలీజ్.

200 మిలియన్ డాలర్ల సమితిబాండ్లు

విరాళాలకై ఉథాంట్ విజ్ఞప్తి

న్యూయార్కు, జనవరి 28

200 మిలియన్ డాలర్ బాండ్లకై విరాళాలీయాల్సిందిగా సమితి ప్రతినిధులను సమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి ఉథాంట్ అభ్యర్థించారు:

సమితి ఆర్థిక కష్టతను తగ్గించుటకు యీ విధానాన్ని అవలంబించుటపట్ల గతమాసం సమితి సమ్మతించింది. బాండుమొత్తాలను 25 సంవత్సరాల తర్వాత తిరిగి చెల్లించాల్సి వుంటుంది.

100 మిలియన్ డాలర్లను దొరకేందుకై అధికార మియాల్సిందిగా ప్రెసిడెంట్ కెన్నడీ అమెరికా కాంగ్రెస్‌ను కోరారు.

ఎన్నికల ప్రచార ప్రసారాలకు కాంగ్రెస్ నూతన ప్రతిపాదన

అన్ని పార్టీలకామోదయోగ్యమైతే ప్రసారాలకు ప్రారంభం

న్యూఢిల్లీ, జన 28

ప్రతిపక్షాల ఉద్దేశాలకు సరిపోవునట్లుగా ఎన్నికల ప్రసారాలకై కాంగ్రెస్ అడ్‌హాక్ ప్రాతిపదికపై ఒక నూతన ప్రతిపాదన చేసింది. ఈ ప్రతిపాదన ప్రకారం కేంద్రంలో ని 5 ప్రతిపక్షాలకుకలిపి మొత్తం 75 నిమిషాలు, కాంగ్రెసుపక్షానికి 90 నిమిషాలుకేటాయించాలి. కాంగ్రెసు మొదట 15 నిమిషాలు తమ యెన్నికల ప్రచారాన్ని ప్రసారం చేస్తుంది ఆ తర్వాత ప్రతిపక్షాలు 15 నిమిషాల చొప్పున ప్రసారాలుప్రతిపక్షాలుచేస్తాయి. ప్రసారాల తర్వాత కాంగ్రెసు మరో 15 నిమిషాలు జవాబు ప్రసారం చేస్తుంది. ఈ ప్రతిపాదనను నేటి సమావేశంలో కాంగ్రెసు కార్యదర్శి శ్రీ జి. రాజగోపాలన్ చేశారు ఎన్నికలప్రధానాధికారి యింతకుముందుచేసిన ప్రతిపాదనలన్నిటినీ ప్రతిపక్షాలు అన్నిరాకరించినవి, నేటి సమావేశంలో కాంగ్రెసు, సోషలిస్టు, కమ్యూనిస్టు, జనసంఘం స్వతంత్రపార్టీప్రతినిధులు పాల్గొన్నారు. పి.ఎస్.పి.ప్రతినిధులుమాత్రం పాల్గొనలేదు శ్రీ రాజ్‌గోపాలన్ ప్రతిపాదనపై అన్నిపార్టీలఅభిప్రాయం కోరబడింది. పార్టీలుతమ అభిప్రాయాలను వెలిబుచ్చిన తర్వాతే ఎన్నికల ప్రసారాలారంభమౌతాయి.

.....

మౌరిటియస్‌కు స్వాతంత్ర్యం

1964 తర్వాత సంభవమని బీజాధుర్ అభిప్రాయం

న్యూఢిల్లీ, జన 28

మౌరిటియస్ విద్య, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ఏ. బీజాధుర్ నేడిచట విలేఖరులతో మాట్లాడుచు ప్రస్తుతం బ్రిటిష్ వలసగా నున్న తమ దేశం 1964 లో యెన్నికలు జరిగిన తర్వాత స్వాతంత్ర్యం పొందగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

ఎన్నికల తర్వాత మెజార్టీ పార్టీ స్వాతంత్ర్యం ప్రకటించాలని తీర్మానాన్ని ఆమోదింపజేస్తే స్వాతంత్ర్యాన్నిచ్చుటకు మౌరిటియస్‌కు హామీ యీయబడిందని ఆయన చెప్పారు.

బీజాధుర్ 2 వ కామన్వెల్తునిద్యాసమ్మేళనంలో పాల్గొనుటకు యిచటికి వచ్చారు. బీజాధుర్ శాతలు భారతదేశం నుండి అచటికి వలస వెళ్ళారు. మౌరిటియస్ జనాభాలో 65 శాతం (8,61,000) భారతీయులని బీజాధుర్ విలేఖరులకు చెప్పారు. ప్రస్తుతం మౌరిటియస్‌లో లేబర్ పార్టీ మంత్రివర్గముంది. లేబర్ పార్టీ గాక యితర పార్టీలుగూడ అచట వున్నవి.

న్యూయార్కు ప్రత్తి

న్యూయార్కు, జనవరి 29

ప్రారంభము	34—25
ముగింపు	34—4[illegible]

4 వ సంయుక్త వారం!

రాజ్‌కమల్స్ వారి

శ్రీకృష్ణ

టెక్నికలర్ చిత్రంలో

మనోజ్ఞంగా చిత్రించబడింది.

దర్శకత్వం: వి. శాంతారాం.

బసంత్ హైదరాబాద్.

ప్లాజా సికింద్రాబాద్.

ప్రతిరోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

హాకీటెస్టు:

4-0తో బెల్జియంపై ఇండియా గెలుపు

హైదరాబాద్, జన 28

గోషామహల్ స్టేడియంలో నేడుజరిగినహాకీటెస్టుమ్యాచ్‌లో ఇండియాజట్టు నాల్గు గోలులు చేసి బెల్జియం జట్టును ఓడించింది. బెల్జియంజట్టు ఒక్క గోలు కూడా చెయ్యలేదు.

డెబ్బది నిమిషాల ఆట సమయములోనూ ఇండియాజట్టు బంతినిపూర్తిగా అధీనంలోఉంచుకొని కోర్టు అంతటా విహారంచేసింది. బెల్జియం జట్టు ఏమీ చేతకాని నిస్సహాయస్థితిలో పడిపోయినది. ఒలింపియన్ కస్టోడియన్ లక్ష్మణును రెండుసార్లు బెల్జియంజట్టు ఊపిరాడనివ్వలేదు. అతడు కొరుకుడుపడలేదు. ఫార్వర్డ్సు సరిగా లేకపోబట్టిగాని లేకుంటే ఇండియాజట్టు ఇంకా ఎక్కువగోలులు చేయగలిగేది. ఒలింపియన్ సెంటర్ ఫార్వర్డు హర్బిందర్ సింగ్ ఎన్నోసార్లు ముందుకు బంతిని తీసుకపోయి గూడా గోలు సమీపంలో విఫలుడయ్యాడు. ఇలా 8 సార్లయినా జరిగింది. రైట్ ఇన్ నాగరాజ్ మొదటిగోలు సాధించాడు. రెండోగోలు హర్బిందర్ సింగ్ చేశాడు, మూడవగోలు కూడా నాగరాజ్ చేశాడు. నాలుగో గోలు మరొక్క నిమిషానికి ఆటముగుస్తుందనగా జరిగినది. శ్రీమతి లలితాసచార్ బహుమతులు పంచారు. గవర్నర్‌కు మొదట్లో క్రీడాకారులు పరిచయం చేయబడినారు. ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య కూడా హాజరయ్యారు.

ఇండియాజట్టు: లక్ష్మణ్, గుర్మీత్ సింగ్, జె.ఎల్. శర్మ (కెప్టెన్), సత్యనారాయణన్ సావంత్, కథిరేశన్, గేశ్వాడ్, నాగరాజ్, హర్బిందర్ సింగ్, కృష్ణమూర్తి, టోప్పో.

బెల్జియంజట్టు: ధిక్, డుబాయిస్, రెమి, బెర్నార్డు, లెక్‌లే, డెలూజే (కెప్టెన్), పెర్టెన్స్, రాదిసెట్, హాన్‌సెన్, రోర్సే, వండ్మెలెన్ అంపైర్లు: యాకూబ్, నాయుడు.

ఇండియా-జర్మనీ హాకీటెస్టు డ్రా

న్యూఢిల్లీ కార్పొరేషన్ స్టేడియములో క్రిక్కిరిసిన ప్రేక్షకుల సమక్షములో నేడు ఆడబడిన ఇండియా-జర్మనీ హాకీటెస్టు మ్యాచ్ గోలుజరుగకుండానే డ్రా అయింది.

జర్మనీజట్టు విజయం సాధించాలని 70 నిమిషాలపాటు శతవిధాల ప్రయత్నించింది. ఇండియా జట్టు కూడా అంత బలమైనదిగా లేకపోయినా గట్టి ఆట ఆడింది. మొదట ప్రకటించిన జట్టులో ఉండవలసిన హమీద్‌గానీ, బండూపాటిల్‌గాని అనారోగ్యంవల్ల పాల్గొనలేకపోయినందున వారిస్థానే ఒలింపియన్‌లు ఉద్దంసింగ్, ఆర్.ఎస్. భోలా ఆడారు.

ఆలిండియా స్కూల్ క్రికెట్

ఫైనల్స్‌కు పశ్చిమమండలం జట్టు చేరిక

హైదరాబాద్‌లో జరుగుతున్న ఆలిండియా స్కూల్ క్రికెట్ టోర్నమెంట్స్‌లో మూడు దినాల సెమి ఫైనల్స్ తుది రోజు ఆటలో టీ సమయానికి 40 నిమిషాలు ముందుగానే ఇన్నింగ్స్ 805 పరుగులతో మ్యూమండలం జట్టును ఓడించి పశ్చిమమండలం జట్టు ఫైనల్స్‌కు చేరుకుంది.

పశ్చిమ మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్ 498, మధ్యమండలం జట్టు 103. 87. మధ్యమండలం జట్టు నేడు 108 పరుగులకుఅందరూఔటయ్యారు.

దక్షిణ మండలం వర్సెస్ తూర్పుమండలం

ఆలిండియాస్కూల్ క్రికెట్ టోర్నమెంటు సెమి ఫైనల్స్ రెండో రోజు ఆట అంతాసికి దక్షిణమండలము జట్టు తమ రెండో ఇన్నింగ్స్‌లో తూర్పు మండలం జట్టుతో ఆడి 5 వికెట్ల నష్టానికి 31 పరుగులు చేసింది. ఇంకచేతిలో 5 రెండో ఇన్నింగ్స్ వికెట్లు 14 పరుగులు మాత్రమే ఉన్నాయి. ఓటమి పొందకుండా ఉండాలంటే తీవ్రకృషి జరగాల్సి ఉంది. అంతకు మునుపు తూర్పు మండలం జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 255పరుగులకు అందరూ ఔటయ్యారు. దక్షిణ మండలం జట్టు మొదటి ఇన్నింగ్ 188.

ఢాకా క్రికెటు టెస్టు

ఢాకాలో సాగుతున్న రెండవ క్రికెట్ టెస్టులో నేడు చాలుగవరోజు ఆట ముగిసేసరికి రెండో ఇన్నింగ్స్‌లో పాకిస్తాన్ జట్టు వికెట్లనష్టం లేకుండా 28 పరుగులు చేసింది. అంతకు పూర్వం ఇంగ్లండ్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 439 పరుగులకు అందరూఔటయ్యారు. పాకిస్తాన్ మొదటి ఇన్నింగ్సు 7 వికెట్ల నష్టానికి 398 పరుగులు. మ్యాచ్ రేపటితో ముగుస్తుంది. మొదటిటెస్టులో ఇంగ్లండ్ జట్టు గెలిచి ఉంది.

నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్

బొంబాయి కూపరేజ్‌లో ఆడుతున్న నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ సెమిఫైనల్స్‌లో మహారాష్ట్ర జట్టు సర్వీసెస్ జట్లమధ్య నేటి ఆట 2-2 గోలులతో డ్రా అయింది. చివరిసగంలోను సర్వీసెస్ జట్టు గోలు సాధించడంతో ఆట డ్రా అయింది.

విజయవాడలో ఎన్నికల వాతావరణం

సభాపతి శ్రీఅయ్యదేవరవారి విజయం ఖాయమని జనవాక్యం

విజయవాడ, జనవరి 28

జనరల్ ఎన్నికలలో పోటీ చేయుటకై నామినేషన్లు దాఖల్ చేసినవారు తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకొనుటకు ఆఖరు గడువు యీ నెల 25వ తేదీ అయివున్నది. (విజయవాడలోని రెండునియోజకవర్గాలలో నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన అభ్యర్థులెవరు (ఒక్క దమ్మి నామినేషన్లు వేసినవారు తప్ప) వారి నామినేషన్లను ఉపసంహరించుకొనే పరిస్థితిలో లేరు.

విజయవాడ ఉత్తర నియోజకవర్గములో ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ మరుపిళ్ళచిట్టి (కాంగ్రెసు), శ్రీతమ్మిన పోతరాజు (కమ్యూనిస్టు), శ్రీబాయిన అప్పారావు (జనసంఘ్), శ్రీ కె. వెంకయ్య (స్వతంత్ర), శ్రీ కె.సూర్యప్రకాశరావు (రిపబ్లికన్స్)చే బలపరచబడుతున్న అభ్యర్థి, నామినేషన్‌లు దాఖల్ చేశారు. ఇక్కడ కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న శ్రీమరుపిళ్ళచిట్టికి యీవ్యాయము బహుముఖ పోటీ ఉండేటట్లు తోస్తున్నది. అయినప్పటికి ఆయన సులభంగా గెలిచే అవకాశాలు ఉన్నవి.

కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీపోతరాజు యీసారి ఎన్నికలలో విజయాన్ని సాధించాలని విశ్వ ప్రయత్నము చేస్తున్నారు. జనసంఘ అభ్యర్థి వర్తకుల ఓట్లు, మతాభిమానుల ఓట్లు చీల్చుతో వచ్చునని అంచనా వేయబడుచున్నది. శ్రీ చిట్టి తన ఎన్నికలప్రచార కార్యక్రమాన్ని 15రోజుల క్రితమే మొదలుపెట్టారు. ఆయన ఎన్నికల ప్రధాన కార్యాలయాన్ని మాజీ పురపాలక సంఘ అధ్యక్షులు డా॥ తెన్నేటిసోపాచలపతిరావు ప్రారంభించారు.

విజయవాడ దక్షిణ నియోజకవర్గం

నగర దక్షిణ నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిగా పోటీచేస్తున్న రాష్ట్రశాసనసభాపతి శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు గట్టి బలమైన పోటీని ఎదుర్కొనవలసి ఉన్నది స్వతంత్ర అభ్యర్థి డా॥ జంధ్యాల దక్షిణామూర్తి, కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు, (విశాలాంధ్ర సంపాదకులు) శ్రీగుడివాడ రామారావు (జనసంఘ అభ్యర్థి) శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం (స్వతంత్రపార్టీ అభ్యర్థి) డా॥ ప్రకాశచంద్ర శతపథి (ప్రజాపార్టీ అభ్యర్థి) శ్రీ అయ్యదేవర వారితో పోటీ చేసే అవకాశాలు ఉన్నవి. ఈ నియోజకవర్గములో 59 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఇది బహుచిన్న నియోజకవర్గము.

శ్రీ పంతులుగారు స్వల్పముగా అస్వస్థులై ఉన్న కారణాన ఆయన తరపున ఒకరిపేరు ప్రతిపాదించినవారు ఆటర్నింగ్ ఆఫీసరుకు నామినేషన్ పత్రము దాఖల్ చేశారు

పరిస్థితులు ఇలా మారినప్పటికి విజయవాడలోని ప్రతి పౌరుడు సభాపతి శ్రీ కాళేశ్వరరావు పంతులుగారి సేవా నిరతిపట్ల అపారమైన గౌరవ ప్రపత్తులు కలిగి ఉన్నాడనటములో సందేహములేదు. శ్రీ పంతులుగారు ఆస్పత్రి నిర్మాణము విషయములోను, తదితర పారసమస్యల గురించి అనువరించిన దృక్పథము విషయములోను ఆయన పలు విమర్శలకు గురికావలసి వస్తున్నది.

స్థానిక కమ్యూనిస్టులు మొదట్లో డా॥ దక్షిణామూర్తికి మాజీ మున్సిపల్ చైర్మెన్) పార్టీటికెట్టు యిచ్చి ఆయన అభ్యర్థిత్వాన్ని పూర్తిగా బలపర్చాలని ఆశించారు. దానికాయన యిష్టపడలేదు యీనెల 12వ తేదీవరకు కాంగ్రెసు పార్టీ తన అభ్యర్థి పేరును ప్రకటించలేదు. అప్పుడు కమ్యూనిస్టు పార్టీ తన అభ్యర్థిగా శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు పేరును ప్రకటించింది. జనసంఘ్ తన అభిమానులనుంచి 6 నేలఓట్లు సేకరించాలని ప్రయత్నించి తద్వారా సంస్థను ఆలిండియా పార్టీగా గుర్తింపచేయుటకై కృషి చేస్తున్నది. జనసంఘ్ ప్రముఖులు వర్తక రంగానికి చెందిన శ్రీ గుడివాడ రామారావును జన సంఘ అభ్యర్థిగా నిర్ణయించారు. స్థానికంగా పాత న్యాయవాదిగా పేరుపొందిన శ్రీ తుమ్మలపల్లి జగన్నాథం పేరును స్వతంత్రపార్టీ తన అభ్యర్థిగా నిర్ణయించింది.

ప్రజాపార్టీ అభ్యర్థిగా పేర్కొనబడ్డ పార్టీ ప్రధాన కార్యదర్శి డా॥ ప్రకాశచంద్ర శతపథి శ్రీఅయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతన వెనుక యేర్పాటుచేయబడ్డ విశాలాంధ్ర మహాసభకు కార్యదర్శిగా వ్యవహరించారు. ఆయన యిప్పుడు ఎన్నికలలో తమ పాత నాయకునితో పోటీపడుతున్నారు.

ఎ. ఎన్. ఎస్. ప్రత్యేక విలేఖరి

సమీక్ష

విజయవాడలోని 2 నియోజకవర్గాలలో కాంగ్రెసు కమ్యూనిస్టు అభ్యర్థులమధ్య తీవ్రమైన వాస్తవిక ముఖాముఖ పోటీ వుండగలదని ఎ.ఎన్.ఎస్. ప్రత్యేకవిలేఖరి నగరంలోని ఎన్నికల ప్రచార వాతావరణాన్ని పరిశీలించి తనఅభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాడు. క్రిందటి జనరల్ ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ టి. వెంకటేశ్వరరావు 11 వేల ఓట్లను సంపాదించుకోవటం జరిగింది. యీ ఎన్నికలలో వెనుకటి కన్నా యెక్కువ ఓట్లను సేకరించుటకు కమ్యూనిస్టు పార్టీ ప్రయత్నిస్తున్నది. ఓటర్లను పోలింగ్ బూతుల వద్దకు తీసుకురాగలిగిన నమ్మకస్తులైన మంచి సమర్థతగల కార్యకర్తలు కాంగ్రెసు సంస్థకు కొరవడి వున్నందున కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు గట్టి చిక్కులో పడ్డారని కమ్యూనిస్టుపార్టీ, జనసంఘ్ పార్టీ అభ్యర్థులకు యీ యిబ్బందిలేదని యిక్కడ భావించబడుచున్నది.

ఏది యేమైనప్పటికి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు గతంలో జరిగిన ఎన్నికలలోను యితర రాష్ట్ర ప్రతికూలతలు కల్పించిన అవరోధాలను వీరత్వంతో అధిగమించిన ఉద్దండులన్న పేరు విజయవాడ పౌరులు అనుకోవడం కద్దు. బహుకాలముగా విజయవాడ పౌరులు శ్రీ పంతులుగారిపట్ల అపారమైన భక్తి ప్రపత్తులు ఆదరాభిమానాలు యీ యెన్నికలలో ఆయన విజయానికి దోహదం చేస్తాయని ప్రతియింటా అనుకోవటం జరుగుచున్నది.

(ఎ. ఎన్. ఎస్)

జనవరి 26 శుక్రవారం

విడుదల

శ్రావ్యమైన సంగీతము, సొంపైన నృత్యములుగల చిత్రం

మహేష్ పిక్చర్స్

మైఠాఠ్ మేరాభాయ్

తా: అమీరా, మహమూద్, వాదిర, నజీర్ హుసేన్, హెలెన్, ముక్రి, లలితాపావర్.

లిబర్టీ- బషీర్‌బాగ్.

కమల్ - హైదరాబాద్

ప్రకాష్- మంగళ్‌హాట్

ఫిలిమ్స్ అండ్ ఫిలిమ్స్ విడుదల.

నేడే చూడండి:

రేచుక్క

(తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, అంజలీదేవి.

కమల్ - చాదర్‌ఘాట్

ఆటలు: 6-0, 9-30.

రిపబ్లిక్ దినోత్సవం 1962 జనవరి 26 నాడు

ఉదయం 10-30 గం. బ్రహ్మాండమైన విడుదల

స్వాతంత్ర్య పోరాటములో ఉప్పు సత్యాగ్రహమునకు సంబంధించిన గాథను తెలుగులో చిత్రించిన మహత్తర చిత్రము.

జాతియొక్క స్వాతంత్ర్య పోరాటంలో అసువుల బాసిన వారికి అంకితంచేసిన తొలి తెలుగు చిత్రం.

జగ్గయ్య సమర్పించుచున్న జాగృతి చిత్రా వారి

పదండి ముందుకు

-: తారాగణం :-

జగ్గయ్య, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, శాంతారావు, కె. వి. ఎస్ శర్మ, సి ఎస్. ఆర్, జమున, జి. వరలక్ష్మి, హేమలత, రాజసులోచన, కొత్తగా ప్రవేశపెట్టబడిన విచిత్ర బాలుడు సురేష్, (హైదరాబాద్ నుండి)

దర్శకత్వం: వి. మధుసూదన్‌రావు. సంగీతం: కోదండపాణి.

నిర్మాత- టి. కృష్ణమూర్తి బి. ఎ. బి. ఎల్.

లిరిక్స్:- సి. నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, శ్రీ శ్రీ.

సంభాషణలు: జగ్గయ్య, ప్లే బ్యాక్: మహమ్మద్ రఫీ, ఘంటసాల.

సాగర్ హైద్రాబాద్ చిత్రా సికింద్రాబాద్

తొలిరోజు నాల్గు ఆటలు: 10-30, 2-30, 6-0, 9-30

తర్వాత ప్రతిరోజు మూడాటలు: 2-30, 6-0, 9-30.

లక్ష్మి వరంగల్. ప్రభాత్ (పూర్తిగా కొత్తగా చేయబడినది.) ఖమ్మం

—వాణి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at Golkonda Printing pres Hyderabad AP